# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 23, ఆగష్టు 2024 16 పేజీలు




5వ పేజీలో...

## కలెక్టర్ ఆకస్మిక పర్యటన




9 లో..

# రూ. రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ధర్నా, రాస్తారోకోలు**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : బేషరతుగా రైతులకు 2లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ధర్నాలు, రాస్తారోకోలు గురువారం నిర్వహించారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హామీని విస్మరించి రుణమాఫీ చేయడం లేదని బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై సంధించారు. రకరకాల కొర్రిలతో రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులపాలు చేస్తున్నారని తుర్పారపట్టారు. జిల్లాలో 30శాతం కూడా రుణమాఫీ జరగలేదని, రుణమాఫీ కోసం రైతులు బ్యాంకులు చుట్టూ, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ చెప్పలరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు.



# నూతన ఆర్వోఆర్ చట్టంపై సలహాలు, సూచనలు అందజేయాలి

**ముసాయిదాపై వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్**



ఖమ్మం, ఆగస్టు 22, ప్రభాతవార్త: భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లోరెవిన్యూ అధికారులు, న్యాయవాదులు, నిపుణులతో నూతన రెవిన్యూ చట్టం 2024 ముసాయిదాపై వర్క్‌షాప్ నిర్వహించారు.

16వ పేజీలో...

## అస్తవ్యస్తంగా సుజాతనగర్ పీహెచ్‌సీ

**ఆస్పత్రి ఆవరణలో పందుల స్వైర విహారం**





5వ పేజీలో...



8 లో..

# గంగారంలో భూ వివాదం

రెండు గిరిజన వర్గాల మధ్య ఘర్షణ

రాజకీయ అండతో పెత్తనం చెలాయిస్తున్న ఓ వర్గం

సీఐ రంగ ప్రవేశంతో తప్పిన పెను ప్రమాదం




8 లో..

## ఇష్టమైతే వస్తారు... కష్టమైతే రారు..

పల్లె దవాఖానాలో వైద్యుల నిర్వాకం

మధ్యాహ్నమే గేట్లు మూసివేత

పట్టుమని 2గంటలు ఉండే పరిస్థితి లేదు

సీజనల్ వ్యాధులతో రోగుల ఇబ్బందులు




# ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ 100 శాతం పూర్తి చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండల పార్టీ ఆధ్వర్యంలో ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ 100 శాతం పూర్తి చేయాలని రైతులందరికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి రైతాంగానికి ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అకోజు సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీపై గొప్పలు, ప్రగల్భాలు చెబుతూ కాలం వెల్లదీస్తుందని, ఆచరణలో పూర్తిగా సాధ్యం కాలేదని అన్నారు. డిసెంబర్ 9లోగా రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు విడతలుగా రుణమాఫీ చేస్తూ అది కూడా



పూర్తిస్థాయిలో చేయకుండా రైతులను మభ్యపెడుతుందని కాంగ్రెస్ పార్టీపై రైతు పక్షాన బీఆర్ఎస్ పోరాటం ప్రారంభమైందని అన్నారు. కేవలం 17,500కోట్లు రుణమాఫీ కేటాయించి మిగతా వారికి మొండి చెయ్యి చూపెట్టారని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అయితే పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పూర్తిగా ఆగిపోతే తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఎందుకు ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రేపాక పూర్ణచంద్రరావు, కాపుల సూరిబాబు, బత్తుల నరసింహులు, అంబటి కర్రకృష్ణ, అయినాల రామకృష్ణ, ప్రదీప్, మాచర్ల రంజిత్, అనిల్, రమేష్, లక్ష్మణ్, నానిపల్లి శ్రీను, రాఘవులు, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల దుశ్చర్యను ఖండిస్తున్నాం

### -బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్

చర్ల, ప్రభాతవార్త :

గత కొద్ది సంవత్సరాలుగా మావోయిస్టు (సీపీఐ) పార్టీలో పనిచేసిన దళిత యువతి బంటు రాధ (25)ను అతి కిరాతకంగా హత్య చేసి మళ్ళీ తాను ఉద్యమ ద్రోహి అని అందుకే చంపివేశామని నిస్సిగ్గుగా ప్రకటించుకో వడమేటని, పార్టీ కమాండర్ స్థాయి సేవలు అందించిన కృతజ్ఞత కూడా లేకుండా పోయిందా అని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ పత్రిక ప్రకటన ద్వారా మావోయిస్టులను ప్రశ్నించారు. ఉద్యమాల పట్ల అవగాహన లేని కౌమార దశలోనే రిక్రూట్ చేసుకుని అత్యంత పిన్న వయస్సులోనే అంతమొందించి గొప్పగా చెప్పుకోవడమేమిటని నిలదీశారు. చర్ల మండలంలోని చెన్నాపురం గ్రామశివారులో ఒక దళిత యువతి శవాన్ని దిక్కులేని విధంగా పడేసి వెల్లడం కలచివేసిందని అన్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం అయితే దళితుల ఆక్రోశం చూడాల్సి ఉంటుందని, ఇకనైనా వారి కుటుంబానికి క్షమాపణలు చెప్పి దళితులపై ఇలాంటి దాడులు ఆపివేయాలని అన్నారు.

## టీబీ,హెచ్ఐవీ వ్యాధులపై జైలులోని ఖైదీలకు అవగాహన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆదేశాల మేరకు డా.సాయికళ్యాణ్, ఇంచార్జ్ జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి సూచనల మేరకు గురువారం భద్రాచలంలోని ప్రత్యేక సబ్‌జైలు ప్రాంగణంలో జైలు సూపరింటెండెంట్ ఉపేందర్ అధ్యక్షతన ఆక్టివ్ టీబీ కేస్ ఫైండింగ్ ప్రోగ్రాం, హెచ్ఐవీ స్కీనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్‌సాతి ఎన్జీవో కో.ఆర్డినేటర్ డా.దేవేందర్,హెచ్ఐవీ సెక్స్‌వల్ డిసీజెస్ గురించి వివరించారు. డీపీపీఎం/ఏసీఎస్ఎం కో.ఆర్డినేటర్ జక్కుల సోమయ్య క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందలించడం, బరువు తగ్గడం, రాత్రిళ్ళు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడడం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పిటల్‌కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స్‌రే పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలల క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని, క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంతకాలం నెలనెల



రూ.500లు పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. క్ష వ్యాధి అనుమానితుల వద్ద నుంచి తెమడ శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సెక్యూర్ ఎన్జీవో సిబ్బంది, ప్రసాద్, ఎస్‌టీఎస్, ఎన్‌టీఈపీ కీ స్టాఫ్ పాల్గొన్నారు.

## పామాయిల్ సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::

రైతులు పామాయిల్ సాగుపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని ఎంపీడీవో జమలారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శంకర్ అన్నారు. గురువారం సోంపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు రైతులకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పామాయిల్ మొక్కలను అందజేసి అనంతరం నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పామాయిల్



మొక్కలను వేసేందుకు రెండు అడుగుల లోతు, రెండు అడుగుల వెడల్పు గోతులు మొక్కలను నాటాలన్నారు. ఎటువంటి చెద పురుగులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పామాయిల్ సాగు చేస్తే రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు అన్నారు. పామాయిల్ సాగు చేస్తున్న భూములలో మూడ సంవత్సరాల వరకు అంతర్గత పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సీడీతో డ్రిప్పును ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. ఉపాధి పథకం ద్వారా పామాయిల్ తోటలు వేసి రైతులకు మొదటి సంవత్సరం రూ.42,662లు, రెండవ సంవత్సరం 26,220, మూడవ సంవత్సరం 26,220 మొత్తం రూ.95,102 అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మి, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సోంపల్లి గ్రామ కార్యదర్శి వెంకటేష్, రైతులు, పండుగ లక్ష్మయ్య, పండుగ రాములు, గ్రామస్తులు, పండుగ వెంకటేశ్వర్లు, బర్ల వెంకటేశ్వర్లు, పండగ వెంకటప్పయ్య, పొందు పెద్దభిక్షం, ధనుగూరు శ్రీనివాసరావు, పెంకే దారుగా పండుగ భాస్కర్, బింగి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

### -ఏఎస్పీ అంకితికుమార్ సంక్వార్

భద్రాచలం, ప్రభాతవార్త :

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఏఎస్పీ అంకితికుమార్ సంక్వార్ అన్నారు. గురువారం స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏఎస్పీ అంకితికుమార్ మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణం పవిత్ర పుణ్యక్షేత్రం రాములవారి దర్శనానికి భక్తులు నిత్యం వస్తుంటారని, భక్తులు పట్ల ఆటో డ్రైవర్లు అంకితభావంతో నడుచుకోవాలని, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించడంతో పాటు ఆటోలకు టాప్ నెంబర్, ప్లేట్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పట్టణంలో ఉన్న ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ అమలు చేయాలి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు సూచనల ప్రకారం బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు మండల అధ్యక్ష, కార్యదర్శులు సోయం రాజారావు పోలిన లంకరాజు మాట్లాడుతూ .. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని, అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులను మరింత గందరగోళానికి గురి చేసిన విధంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు సయ్యద్అజీజ్, ముమ్మనేని అరవింద్, చినగొర్ల రాజబాబు, ఏనూటి జనార్దన్, తూరం రవి, మండల యువజన అధ్యక్ష, కార్యదర్శులు కాకి అనిల్, నేరిబోయిన చంద్రశేఖర్, మండల యువ నాయకులు వేములవాడ కృష్ణార్జునరావు, అంబోజీ సతీష్, ఎన్నమూరి సృజన్, అంగులూరు శ్రీను, రైతులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలో వన మహోత్సవం

### -కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన విద్యార్థులు, సిబ్బంది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కళాశాల సిబ్బంది, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ప్లాంట్1 ట్రీ ఫర్ మదర్ అనే ఉద్దేశ్యంతో మొక్కలు నాటడం, మొక్కలపై ప్రేమలు పెంచుకునేలా చేసిందని, నాటిన ప్రతి మొక్కను మన కుటుంబసభ్యుల్లా భావించి, ఆ భావనతో ప్రతి మొక్క పెరిగేలా బాధ్యత తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ వరదరాజు విద్యార్థులకు, ప్రజలకు సూచించారు. ప్రతి వాలంటీర్ తన బాధ్యతగా మొక్కలను పెంచి కాపాడాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి పలువురు అధ్యాపకులు, పంచాయతీ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరిలో జింక్ లోపం, యాజమాన్య పద్ధతులు





వైరా, ఆగస్ట్22,ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాలో ఈ వానాకాలం వరి సాధారణ విస్తీర్ణం 2.83లక్షల ఎకరాలు ఉండగా సుమారు 1.40లక్షల ఎకరాల్లో సాగు చేయడం జరుగుతుందని, జిల్లాలో సాగు చేస్తున్న వారిలో కొన్ని ప్రాంతాల్లో జింక్ లోపం ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, రైతులు జింక్ లోపం యొక్క లక్షణాలను గుర్తించి సకాలంలో యాజమాన్య పద్ధతులను పాటించాల్సిందిగా కృషి విజ్ఞాన కేంద్రం(కెవికె) వైరా కోఆర్డినేటర్ డాక్టర్ కె.రవికుమార్ వివరించారు. జింక్ లోపం లక్షణాలు నాటిన రెండు రోజుల్లో వరిలో జింక్ లోపం లక్షణాలు పొలంలో పల్లపు ప్రాంతాల్లో వలయాకారంగా కనిపించడం మొదలవుతుందని, జింక్ లోపించినప్పుడు ఆకు మొదలు భాగంలో మధ్య ఈనె హరితం కోల్పోయి పసుపు రంగు వర్ణంలోకి పోతుందని అంటే ఆకుపచ్చ రంగు పోయి మొదలు పసుపు రంగుగా మారిపోతాయి. తర్వాత కొనభాగం మాములుగా ఆకుపచ్చ రంగులో ఉంటుంది. ఈ లక్షణాలు పై నుంచి 3లేక4వ ఆకుల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ముదురు ఆకుల్లో కూడా ఈ లక్షణం కనిపించవచ్చును. నల్ల నేలల్లో గనుక చూసినట్లయితే ఆకు పసుపు రంగులో కనిపిస్తాయి. అదే ఎర్ర నేలల్లో అయితే ముదురు ఆకులు తప్పు పట్టినట్లుగా ఉండటం ముఖ్య లక్షణాలుగా గమనించవచ్చును. ఆకులను పరిశీలించినట్లయితే ముదురు ఆకు చివరిలో మధ్య ఈ నేలకు ఇరుపక్కల తుప్పు రంగు లేదా ముదురు ఇటుక రంగు గల చిన్న చిన్న మచ్చలు విడిగా కాని కలిసి గాని వరి ఆకుల మధ్య కనిపిస్తాయి. జింక్ లోపం గల ఆకులు చిన్నవిగా నులుకుండే ఆకారంలో ఉంటాయి. ఆకులు పెలుసుగా ఉండి వంచగానే శబ్దం చేసూనత విరిగిపోతాయి. కొత్తగా వస్తున్న ఆకులు చిన్నవిగా ఉంటాయి. వరి మొక్కలు, పిలకలు వేయడం తగ్గుతాయి. చౌడు భూముల్లో కొత్తగా సాగులోకి తెచ్చిన భూముల్లో జింకు లోపం తీవ్రంగా ఉన్నప్పుడు 25 నుంచి 40 రోజుల మధ్యలో చాలా మొక్కలు చనిపోతాయి. యాజమాన్య పద్ధతులు జింక్ లోపం నివారణకు నాట్లు వేసిన రెండు నుంచి ఐదు వారాల మధ్య పైరు మీద జింక్ లోపాన్ని గుర్తొసేనత పొలం నుంచి పాత నీటిని బయటకు పంపించి కొత్త నీటిని లోపలికి పెట్టాలి. ప్రతి మూడు పైర్లకు ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్‌ను నాటే ముందు వేసి జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. జింక్ సల్ఫేట్‌ను ఆకరు దమ్ముకు ముందుగా వేసి బాగా కలియదున్నాలి. ఇతర రసాయన ఎరువుల్లో ముఖ్యంగా భాస్వరం ఎరువుతో కలిపి జింక్ సల్ఫేట్‌ని వేయకూడదు. అందుచేత ఒకదాని తర్వాత ఇంకోటి రెండు మూడు రోజుల గడువు ఇచ్చి వేయడం మంచిది. చౌడు భూముల్లో ఎకరాకు 40 కిలోల జింక్ సల్ఫేట్‌ను వేయాలి. జింకు లోపం పైరు మీద గమనించిన వెంటనే జింక్‌సల్ఫేట్ ద్రావణాన్ని రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేయాలని వివరించారు.

## ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి



కరకగూడెం,ప్రభాతవార్త:

మాయ మాటలతోటి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచినా ప్రజలను.రైతులను మోసం చేసిందని కరకగూడెం బీఆర్ఎస్‌పార్టీ మండల అద్యక్షులు రావుల సోమయ్య అన్నారు.గురువారం కరకగూడెం మండల కేంద్రంలో రైతులతో కలిసి ధర్నాచేసి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. .రైతులందరికీ ఎటువంటి ఆంక్షలు లేకుండా 2లక్షల రూపాయల రుణమాఫీ చేసీ తక్షణమే రైతు ఖాతాల్లో రైతుబంధు జమచేయాలని డిమాండ్ చేశారు.రైతులు వ్యవసాయాన్నేనమ్ముకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాలక్షేపం చేస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి,కొమరం రాంబాబు,పోగు వెంకటేశ్వర్లు,గుడ్ల రంజిత్, కటకం లెనిన్,ఎల్లు రామకృష్ణారెడ్డి,పోలెబోయిన కృష్ణారావు,మాజీ సర్పంచులు ఊకే రామనాథం,పాయం నర్సింహారావు,కొమరం విశ్వనాథం పాల్గొన్నారు..

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



అశ్వాపురం,ఆగస్టు22,ప్రభాతవార్త.

చిరంజీవి ప్రజా సేవ సమితి మండల అధ్యక్షుడు మడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో గురువారం కాలువబజార్‌లో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. షిరిడి సాయినాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు పాలు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. రమేష్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి తెలుగు సినీ ప్రపంచలంఓ తనదైన శైలితో వేలాదిమంది అభిమానులను సంపాదించుకొని,ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారని,బ్లడ్ బ్యాంకు ఆక్సిజన్ సిలిండర్లు సరఫరా చేస్తూ పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారని అన్నారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానసంఘం నాయకులు బాగోతపు సతీష్,కొమ్ము రాంబాబు,అద్దంకి పాపారావు,మందా రాంబాబు,మడిపల్లి సతీష్,వరప్రసాద్,అద్దంకి లక్ష్మణరావు,బానోత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతుల రుణాలు మాఫీ చేయాలి

సత్తుపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానాలలో భాగమైన రైతు రుణమాఫీని ఏ విధమైనటువంటి షరతులు లేకుండా అందరి రైతులకు రుణమాఫీ చేసి తీరాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రైతులతో కలిసి ధర్నా చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేశానని ప్రచారాలు చేసుకుంటున్నారే తప్ప వాస్తవంగా అట్టి రుణమాఫీలు రైతులకు జరగలేదని బాధిత రైతుల నుండి కూడా ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రుణమాఫీ విషయంలో మంత్రులు ఒక మాట, ముఖ్యమంత్రి ఒక మాట, పొంతన లేని ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఈ రుణమాఫీ వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదని సండ్ర వెంకట వీరయ్య ఎద్దేవా చేశారు. రైతులు రుణాలు తీసుకుంటే పైన ఉన్న వడ్డీ చెల్లిస్తేనే రుణమాఫీ అవుతుందని ఇప్పుడు అంటున్నారని, ఎంత మందికి రుణమాఫీ ఇవ్వాలో శాస్త్రీయంగా లెక్కలు లేవని, ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ మీద చిత్తశుద్ధిలేదని సండ్ర ఆరోపించారు. రుణమాఫీ కాలేదని రోడ్డెక్కుతున్న రైతుల పట్ల సాంకేతిక కారణాల వల్ల రుణాలు మాఫీ కాలేదని, తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని గత పది సంవత్సరాలుగా అదే అకౌంట్స్‌తో ఉపయోగిస్తున్నారని, అప్పుడు లేని సాంకేతిక కారణాలు ఇప్పుడు ఎందుకు వస్తాయ ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన సీతారామ ప్రాజెక్టును వారు మేం చేశామని గొప్పలు చెబుతున్నారని, ఆ ప్రాజెక్టు నీరు ఇటీవల వదిలారని, ఇప్పుడు ఆ ప్రాజెక్టు నుండి నీళ్లు వస్తున్నాయా అని ప్రశ్నించారు. రుణమాఫీ అమలుకాని రైతులను గుర్తించి చివరి రైతు వరకు షరతులు లేని రుణమాఫీ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమా మహేశ్వరరావు, దొడ్డా హైమావతి శంకర్‌రావు , పగట్ల వెంకటేశ్వరరావు, కట్టా అజయ్ కుమార్, మోదుగు పుల్లారావు, కౌన్సిలర్లు షేక్. చాంద్‌పాషా, ఎస్‌కె. రఫి, మల్లూరు అంకంరాజు, వల్లభనేని పవణ్, కౌన్సిలర్లు అనీల్, రఘు, షేక్. చాంద్‌పాషా, నియోజకవర్గంలోని పలు మండలాల నుండి వచ్చిన బీఆర్ఎస్ నాయులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నిబంధనలు లేకుండా రుణమాఫీ చేయాలి
### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



వైరా, ఆగస్ట్22,ప్రభాతవార్త:

తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన రూ.2లక్షల రుణమాఫి నిబంధన లేకుండా ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ తన ఎనినకల ప్రచారంలో భాగంగా ఎలాగైనా గెలవాలని, కాంక్షతో అనేక అబద్దాలు, ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇస్తూ దానిలో భాగంగా తెలంగాణలోని ప్రతి రైతుకు రూ.2లక్షల వరకు రుణమాఫి చేస్తానని హామీ ఇచ్చి గెలిచిన మరుక్షణమే అనేక హామీలు తుంగలో తొక్కి రైతులను మోసంగించడం జరిగింది. రూ.31వేల కోట్లకు గాను కేవలం రూ.17వేల కోట్లు మాఫి చేసి చేతులు దులుపుకొని మొత్తం మాఫి చేస్తామని, సంకలు గుద్దుకోవడం జరుగుతుంది. దీనిని కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల నియోజకవర్గ కేంద్రాల్లో రైతు పక్షాన ఎటువంటి షరతులు లేకుండా వెంటనే ప్రతి రైతుకు రూ.2లక్షలు రుణమాఫి అమలు చేయాలని, వైరా పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వైరా తహశీల్దార్ కార్యాలయంలో రైతుల పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నంబూరి వారింట పెళ్లి సందడి



వైరా, ఆగస్ట్22,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు నంబూరు రామారావు, శ్రీదేవి దంపతుల కుమారుడు భరత్‌సాయి పెళ్లి సందర్భంగా బుధవారం రాత్రి ఆటపాట డ్యానునసలతో సంగీత్ కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. గురువారం భరత్‌సాయి ఉపశయనం అనంతరం బంధుమిత్రులు కుటుంబ సభ్యులు ముహూర్త సమయానికి బంధువుల జంటలు తలకు నూనె వ్రాసి మంగళ స్నానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మంత్రోత్సరణలతో పూజలు నిర్వహించారు. ఏదైనా పెళ్లి శుభకార్యాల్లో మనసుకు చాలా ఒత్తిడికి లోనమవుతుందని మంగళస్నానాలతో మనసును శాంతం కలిగించడమే మంగళస్నానం లక్ష్యమని పురోహితులు వివరించారు. వచ్చిన బంధుమిత్రులు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు, స్నేహితులు భరత్ ఉపనయన కార్యక్రమంలో నంబూరు రామారావు, కుటుంబ సభ్యులు, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుండ్రు శ్యామ్‌బాబు, రంగా సత్యనారాయణ, చింతోజు నాగేశ్వరరావు, నంబూరి శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, పెనుగొండ ఉపేందర్‌రావు, వై.బుచ్చిరామారావు, నాళ్ళ నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్ తదితరులు భరత్‌సాయిని ఆశీర్వదించారు.

## వ్యక్తి ఆత్మహత్య

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండలంలోని మోతె గ్రామానికి చెందిన మంద సారయ్య (50) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ఏ రాజేందర్ తెలిపారు. మృతుడి భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.




## సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక విమర్శలు

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లంకా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. గురువారం లక్ష్మీనగరం గ్రామంలో ఆ పార్టీ కార్తకర్యల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రూ.1లక్ష రుణమాఫీ చేస్తామని, మాట తప్పిన ఆ పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతులకు చేస్తున్న రుణమాఫీపై రాస్తారోకోలు, ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ అమలు కోసం కట్టుబడి రుణమాఫీలు చేస్తుంటే చూస్తూ ఓర్వలేక పోతున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి తప్పుల తడకగా ఉండడంతో రుణమాఫీలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అవగాహన లేక రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని, రైతులందరికి న్యాయం చేసేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కుంజా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, కొమ్ము రంజిత్‌కుమార్, సోడి చంటిబాబు, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, లంకా రాంప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అమ్మకోసం ఒక మొక్క నాటుదాం

**-బూర్గంపహాడ్ గ్రామపంచాయతీలో ఈవో**

**సమ్మయ్య ఆధ్వర్యంలో నాటిన మొక్కలు**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*




ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ కోసం ఒక మొక్క నాటుదాం అనే నినాదంతో బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ ఈవో కొమురం సమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఖాళీ ప్రదేశంలో స్థానిక యువత సహకారంతో మొక్కలు నాటారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అమ్మ కోసం ఓ మొక్క అనే నినాదం ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకుతుందని అమ్మకోసమైనా ఓ మొక్క నాటుదాం అంటూ ప్రతి ఒక్కరూ మొక్క నాటి తద్వారా ప్రపంచ పర్యావరణ సంరక్షణలో మనం ఒక భాగస్వామ్యం అవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం చేసుకుని విరివిగా మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రవీందర్‌బాబు, యూడీసీ రఘు, స్థానిక యోజన కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్, దుద్దుకూరురమేష్, శిరా నాని, శనగ కిషోర్, ప్రతాప్, పంచాయతీ సిబ్బంది అనిల్, దిలీప్, వెంకన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ తమ శేష జీవితాన్ని ఆహ్లాదంగా గడపాలి

**-న్యాయమూర్తి**

**వెంకటేశ్వరరావు, సీఐ సంజీవరావు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా భద్రాచలం పట్టణంలోని ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో వయో వృద్ధులకు వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించుట గురించి మండల న్యాయ సేవా సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సదస్సుకు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా, సీఐ సంజీరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



టీ.చైతన్య, న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, పామరాజు తిరుమలరావు, ఎం.వీ.రమణ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. సీనియర్ సిటిజన్స్ కోసం అమలులో ఉన్నది మెయింటనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి వివరించారు. అనంతరం సీఐ సంజీవరావు మాట్లాడుతూ .. సీనియర్ సిటిజెన్స్‌ను ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పోలీసు స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలని, తప్పకుండా వారికి పోలీసు సహకారం ఉంటుందని తెలియజేశారు. అనంతరం అతిథులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ కేఎస్ఎల్‌వి ప్రసాద్, డీ.కృష్ణమూర్తి, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, వై.మంగమ్మ, రాజబాబు, సుబ్బయ్యచౌదరి, నాళం సత్యనారాయణ, ఐ.వీ. సత్యనారాయణ, అక్కయ్య, వీ.రాంబాబు, జగన్మోహనరావు, బీ.రాజు, కే.ఎస్.ఏ.ఎల్.ఎస్.ప్రబావతి, వీ.రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో పొదెంకు అపూర్వ స్వాగతం

**-పట్టణంలో భారీ ర్యాలీ**

**-కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు**

**-పొదెంకు ఘనంగా**

**పౌర సన్మానం**

**-కాంగ్రెస్ జెండానే పొదెం**

**ఎజెండా .. వక్తలు**

**-కార్యకర్తల రుణం తీర్చుకుంటా**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా భద్రాచలం వచ్చిన ఏఐసీసీ సభ్యుడు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తొలుత బ్రిడ్జి సెంటర్‌కు చేరుకున్న పొదెంకు మంగళ హారతులు పట్టి ఘనంగా స్వాగతించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల భారీ జన సందోహం నడుమ పొదెంను ఓపెన్ టాప్ జీపుపై ఊరేగింపుగా బ్రిడ్జి సెంటర్, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్డు మీదుగా కేకే ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు కాల్చి నాయకులు, కార్యకర్తలు తమ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం కేకే ఫంక్షన్ హాల్‌లో భద్రాచలం శాసనసభ్యుడు



డా.తెల్లం వెంకట్రావు అధ్యక్షతన పౌర సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టణానికి చెందిన ప్రముఖులు, పొదెంను ఘనంగా సన్మానించారు.

**-కార్యకర్తల రుణం తీర్చుకుంటా .. పొదెం వీరయ్య**

సభను ఉద్దేశించి సన్మాన గ్రహీత తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ .. పెద్ద ఎత్తున పౌర సన్మానంకు తరలి వచ్చి నాపై అభిమానంతో ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల రుణం తీర్చుకుంటానని అందరికి కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు.

**-వీరన్న అభినందనీయుడు**

**-ఎమ్మెల్యే డా.తెల్లం**

తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన భద్రాచలం మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్యకు ప్రస్తుతం భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అభినందనలు తెలిపారు. తామిద్దరం సమన్వయంతో పనిచేసి భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వెల్లడించారు.

**-పొదెంది కాంగ్రెస్‌లో పెద్ద చరిత్ర**

**-వైరా ఎమ్మెల్యే శ్రీరామచంద్రనాయక్**

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన పొదెం వీరయ్యకు కాంగ్రెస్ పార్టీలో పెద్ద చర్తిర అని వైరా శాసనసభ్యుడు రామచంద్రనాయక్ వెల్లడించారు. విలువలతో కూడిన ప్రయాణం పొదెంకే దక్కిందన్నారు. భ్రదాచలం ప్రాంత ప్రజలు ఎంతో అదృష్టవంతులని కాంగ్రెస్ దిగ్గజాలు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియా గాంధీ తదతరులు ప్రాంతంలో సంచరించిన విషయాన్ని గుర్తు చేశారు. పొదెం, డా.తెల్లంలకు ఇద్దరికి కూడా ప్రభుత్వ పెద్దలతో మంచి సంబంధాలు ఉన్నాయని ఈ ప్రాంత అభివృద్ధి సమన్వయంతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ నాయకులు, పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, గిరిజన దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం కరకట్ట పటిష్టతకు అధికారులు చర్యలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

దుమ్ముగూడెం గ్రామం వద్ద గోదావరి కరకట్టపై భారీ గోతులు ఏర్పడి కరకట్ట ప్రమాద స్థాయిలో ఉందని ఇటీవల గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు మొర పెట్టుకున్నారు. చరవాణి ద్వారా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే దుమ్ముగూడెం గోదావరి కరకట్టపై ఏర్పడ్డ గోతులను త్వరిత గతిన పూడ్చాలని, పిచ్చిచెట్లు, జంగిల్ క్లియరెన్స్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడంతో ఇరిగేషన్ అధికారులు గురువారం కరకట్ట మరమ్మత్తులను చేపట్టారు. డీఈ



మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో కరకట్టపై మూసుకుపోయి ఉన్న పిచ్చిమొక్కలను జేసీబీ ద్వారా తొలగించారు. పూర్తి స్థాయిలో కరకట్టపై ఉన్న జంగిల్‌క్లియరెన్స్ చేసిన తరువాత కరకట్టపై ఏర్పడిన గోతులను గుర్తించి శుక్రవారం గోతులను పూడ్చే చర్యలు చేపడతామని డీఈ తెలిపారు. కరకట్ట పటిష్టతకు ఇరిగేషన్ ఉన్నతాధికారుల ఆదేశాలతో కరకట్టకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, గ్రామస్తులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజుసుహాస్, సిబ్బంది మస్తాన్‌వలీ, తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఏ ఆంక్షలు లేకుండా రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలి

**- బీఆర్ఎస్ పోరుబాట**

## ధర్నాలో మాజీ మంత్రి వనమా

కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త: రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద రుణమాఫీ కోసం కొత్తగూడెంలో వనమా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ పోరుబాట ధర్నాతో కొత్తగూడెం దద్దరిల్లింది. ఎంతోమంది అమరుల





త్యాగఫలమే సాధించుకున్న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సరైన సౌకర్యాలు లేక రైతులు, తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ చేసింది పావలా శాతం అని, రైతులను వందశాతం దోకా చేసిందని అన్నారు. కొంత మందికి మాత్రమే రుణమాఫీ చేసి మిగిలిన వారికి మొండిచేయి చూపించారన్నారు. ఎన్నికల సమయంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీని విస్మరించిందని, ఇదే అంశంపై బీఆర్ఎస్ నేతలను నోరు మెదపకుండా దుర్భాషలు ఆడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి వనమా అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుదినద చెప్తారని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఏ ఒక్క రైతుకి అన్యాయం జరిగినా సంహించేది లేదని అన్నారు. రైతు పక్షపాతిగా నేను ఎప్పుడూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కిలారు నాగేశ్వరరావు, బదావత్ శాంతి, భూక్యా సోనా, మడిగా సరస్వతి, దామోదర్, బత్తుల వీరయ్య, కొట్టి వెంకటేశ్వర్లు, అన్వర్ పాషా, బండారి రుక్మాంగదర్, అంబుల వేణు, వేముల ప్రసాద్, నవతన్, కాంపెల్లి కనకేష్, మంతపురి రాజుగౌడ్, మల్లెల శ్రీరాంమూర్తి, పూసల విశ్వనాథం, కనగాల బాలకృష్ణ, జక్కుల సుందర్, వినోద్, ఎండీ అహ్మద్, తలుగు అశోక్, ఎండీ నిజాం, కన్నీ, బాబీ, రాజేందర్, ప్రసాద్, అచ్చ నరేందర్, దుర్గేశ్, కొత్వాల సత్యం, ముత్యాల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెం స్పోర్ట్స్, ప్రభాతవార్త: నాలుగో జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ, టైక్వాండో పోటీల్లో గెలుపొందిన చిన్నారులను కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అభినందించారు. కొత్తగూడెం టైక్వాండో క్రీడాకారులను డీఎస్పీ రెహమాన్ గురువారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ నెల 19, 20 తేదీల్లో తెలంగాణ రాష్ట్రం నాల్గవ జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ, టైక్వాండో క్రీడా పోటీలు భువనగిరి వేదికగా నిర్వహించారు. టైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇనిగాల



మొగిలి ఆధ్వర్యంలో పాల్గొన్న క్రీడాకారులు మూడు స్వర్ణ పతకాలు, మూడు వెండి పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసం నిత్య ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుందని, యువకులు చిన్నారులు క్రీడల్లో, చదువుల్లో కూడా రాణించాలని, దేశాన్ని గర్వించదగిన పౌరులుగా తయారు కావాలని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు నిట్ట ప్రణయ్‌కుమార్, అవినాష్, జయదీప్ వెండి పతకాలు గెలుచుకున్నారు. చరణ్, డానియల్, గౌతమ్, నిట్ట ప్రసాద్, రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కాశీ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**- శిథిలావస్థలో ఉన్న పలు పాఠశాలల పరిశీలన**
**- బేతాళపాడు పంచాయతీ కార్యాలయం సందర్శన**
**- అంతర్ పంటగా మునగసాగు చేసుకోవాలని రైతులకు సూచన**

జూలూరుపాడు, ప్రభాతవార్త: జూలూరుపాడు మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా పర్యటించారు. మండలంలోని చింతల్‌తండా, బేతాళపాడు, మాచినేనిపేట తండా, కొమ్ముగూడెం తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. మారుమూల గ్రామమైన చింతల్‌తండాను ఆయన సందర్శించి రైతుల పరిస్థితి వ్యవసాయ సాగు రుణమాఫీ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.



అంతర్‌పంటగా మునగసాగు చేసుకోవాలని, తద్వారా లాభాలు గడించవచ్చని ఆయన రైతులకు సూచించారు. మునగ సాగు అంగీకరించిన భూక్యా దేవా పొలంలో మునగ మొక్కలు నాటారు. బేతాళపాడు పంచాయతీ కార్యాలయాన్ని, అక్కడ ఏర్పాటు చేసిన ఇంకుడు గుంటలను ఆయన పరిశీలించారు. మాచినేనిపేట తండా, బేతాళపాడులోని పురాతన భవనాలలో నడుస్తున్న పాఠశాలలను ఆయన పరిశీలించారు. పాఠశాల భవనాల నిర్మాణానికి ఎస్టిమేషన్ వేసి పంపించాలని అధికారులకు సూచించారు. కొమ్ముగూడెంలో గ్రామస్తుల సూచన మేరకు



పశువుల ఆస్పత్రి భవనాన్ని ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ... విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామాల్లో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఆయన వెంట డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, అడిషనల్ పీడీ రవి, ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి, ఎంపీవో తులసీరాం, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

జూలూరుపాడు, ఆగస్టు 22 - ప్రభాతవార్త: ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రేడ్ 2 హెచ్ఎంలకు పదోన్నతులు కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే డీఎస్సీ నిర్వహించిన నియామకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ఎక్కువ భాగం ఏజెన్సీలో ఉన్నందున ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రభుత్వ ధరకే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, 317 జీవోపై వచ్చిన ఉపాధ్యాయులను వెంటనే వారి సొంత జిల్లాలకు పంపించాలని

## నూతన రైల్వేలైన్‌కు బడ్జెట్ మంజూరు చేసినందుకు ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:



మల్కాజ్‌గిరి నుంచి భద్రాచలం నూతన రైల్వే లైన్ మంజూరు చేసినందుకు, వెంటనే బడ్జెట్‌ను కూడా మంజూరు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రైల్వే శాఖా మంత్రి అయినటువంటి అశ్విని, వైష్ణవిలకు, ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్‌కు, రామభక్తుల తరపున కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ కన్వీనర్ కొదమసింహం పాండురంగాచార్యులు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా దక్షిణ భారత అయోధ్యగా ఉన్నటువంటి భద్రాచలం పుణ్యక్షేత్రం కేంద్ర ప్రభుత్వం, రైల్వేశాఖ ఈ బడ్జెట్ మంజూరు చేసినందుకు, ఇక్కడ ప్రజలు చాలా ఆనందం ప్రకటిస్తున్నారని, ధన్యవాదాలు తెలియపర్చుకుంటున్నారని అన్నారు.

## అస్తవ్యస్తంగా ఉన్న సుజాతనగర్‌పీహెచ్‌సీ

**- ఆస్పత్రి ఆవరణలో పందుల స్వైర విహారం**
**- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు**





కొత్తగూడెం టౌన్/సుజాతనగర్, ఆగస్టు 22 - ప్రభాతవార్త: జిల్లాలోని సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా తయారైంది. ఈ మేరకు బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్ మాట్లాడుతూ... సుజాతనగర్ మండల చుట్టూ సుమారు 20 గ్రామాల ప్రజలు నిత్యం మండలంలోని పీహెచ్‌సీకి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటారన్నారు. ఈ మధ్య కాలంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి అత్యంత ప్రమాదకరమైనటువంటి విష జ్వరాలు వస్తున్న తరుణంలో ఆస్పత్రి వద్దకు జనాలు వెళ్లడానికి భయపడేటటువంటి పరిస్థితి నేడు మనం చూస్తున్నామన్నారు. ఆస్పత్రి చుట్టుపక్కల పరిసరాలు మొత్తం కూడాను చెత్తాచెదారంతో నిండిపోయి అక్కడ దోమలు నివసిస్తూ వచ్చే రోగులకు మరింత అనారోగ్యం, రోగం బారిన పడే విధంగా ఉందని, వీధి కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కనీసం ఇకనైనా స్పందించి శానిటేషన్, దోమల నివారణకు పిచికారి చేయించాలని, పందుల బెడదను తొలగించాలని, రోగులకు కనీసం కూర్చునే కుర్చీలను ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్, నీటిని ఏర్పాటు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పారిశుధ్యం పడకేసిందని, వైద్యం అటకెక్కిందని, రైతులను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళావతి, ఉపేందర్, పుల్లారావు, లక్ష్మీ, నర్సయ్య, ఉమ, రామనాధం, శకుంతల పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి




*జూలూరుపాడు, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*

రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దారన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌నేత లకావత్ గిరిబాబు మాట్లాడుతూ... రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ పిలుపు మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వదనద టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రైతులకు వచ్చిన తర్వాత రుణమాఫీపై పలు ఆంక్షలు విధించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని చెప్పడం పూర్తిగా అవాస్తవమన్నారు. ఎన్నికల్లో రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పింది. రూ.40 వేల కోట్లు ఎస్ఎల్‌బీసీలు చెప్పింది రూ.49,500 కోట్లు అని బడ్జెట్ చెప్పిందని అన్నారు. టీఆర్ఎస్ హయాంలో మొదటిసారి 35 లక్షల మంది రైతులకు లక్ష రూపాయల చొప్పున రూ.17 వేల కోట్లు మాఫీ జరిగిందని, ఏక కాలంలో రుణమాఫీ అని చెప్పి మూడు విడతల్లో పలు షరతులు విధించి మమా అనిపించారని అన్నారు. పలు ఆంక్షలతో లక్షలాది మంది రైతులకు తీరని అన్యాయం జరిగిందని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఆందోళను నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ రైతులు తిరిగి మొరపెట్టుకున్నా పట్టించుకునే వాడే లేదని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ స్వాతిబిందుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చావా వెంకటరామారావు, కళావతి, భూక్యా జవహర్‌లాల్, లకావత్ హేమ్లా, మందా రంజిత్, బానోత్ చిన్న, గుమ్మడి వెంకటేశ్వర్లు, లవ్ కుమార్, అశోక్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

## ఏరియాలో సమస్యలపై జీఎంను కలిసిన రజాక్



*రుద్రంపూర్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యలపై జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం శాలెంరాజును ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. పర్సనల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి కార్మిక సమస్యలు చాలా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని ఆయన చర్చించారు. ఏరియా వర్క్‌షాప్ సమస్యలపై, వీకే, ఓసీపీ, సత్తుపల్లిలోని క్వార్టర్స్, కార్మికుల సమస్యలు, రుద్రంపూర్ డిస్పెన్సరీ, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్, వజ్రాలగుట్టపై గ్రౌండ్, అథ్లెటిక్స్ వజ్రాల గుట్ట ఎక్కడానికి ఇబ్బంది కరంగా లేకుండా చూడాలని కోరారు.

## టీచర్లను నియమించాలని డీఈవోకు వినతి



*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*

మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు టీచర్లను నియమించాలని మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ కోరారు. డీఈవో వెంకటేశ్వర చారిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లామని, వెంటనే స్పందించి ఉపాధ్యాయులను త్వరగా పంపించాలని లెటర్ ఇచ్చారని, ఆ లెటర్‌ను డీఈవోకు అందించారు.

## పాముకాటుకు గురైన గొర్రెల కాపరి





*పాల్వంచ టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*

స్థానిక పాండురంగాపురంలోని గొర్రెలను కాస్తూ జీవిస్తున్న అమృత్‌బాబు అనే వ్యక్తికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నారు. గొర్రెలను మేతకోసం తీసుకెళ్లిన సమయంలో రక్తపింజర పాము కాటు వేసింది. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొని రాగా ఈరోజు బంద్ ఉందని బుధవారంసిబ్బంది చెప్పడంతో వెంటనే వారు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ట్రీట్‌మెంట్ ఇంజక్షన్ సరిపోక చనిపోయే పరిస్థితికి వచ్చారు. ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్తే బాగుంటుందని కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాణాపాయ స్థితిలో ఉన్న అమృత్‌బాబుని వారు చేర్చుకొని వైద్యం మొదలుపెట్టారు. కానీ మెడిసిన్స్‌కి చాలా డబ్బులు అవసరం పడుతుందని, ఈ నిరుపేద దగ్గర రూపాయి కూడా లేదు. ఆ ఊరి గ్రామస్తులు కొంత చందాలు వేసుకొని ఇచ్చారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న చలువాది ట్రస్టు వ్యవస్థాపకుడు చలువాది ప్రకాష్, రాజ్యలక్ష్మి, వారి మిత్రులు కలిసి రూ.13,500 ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాంజలి నాయుడు, నాంపెల్లి వేణు, రవి కిరాణం, కొత్తగుండ్ల కుటుంబరావు, కేకే ఫ్యాన్సీ, క్వాలిటీ ప్రింటింగ్ పసుమర్తి నాగేశ్వరరావు, వసుంధర జ్యువెలరీ దారం శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ఆదిదేవుడు గణేశుని ఆశీస్సులు అందరికీ ఉండాలి





*పాల్వంచ టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*

సకల మానవాళిలో మొదటి ఆదిదేవుడైన గణేశుని ఆశీస్సులు, కృపాకటాక్షాలు అందరికీ ఉండాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సెప్టెంబర్ నెలలో జరగనున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాత పాల్వంచలో తూర్పు బజార్‌లో ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఉత్సవ మంటప నిర్మాణ పనులను గురువారం ఆయన భూమిపూజ చేసి పందిరి గుంజ నాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల సత్యనారాయణ, కందుకూరి రాము, ఉత్సవ నిర్వాహకులు వంశీ, ప్రవీణ్, అభి, సంజిత్, త్రిదేవ్, ప్రశాంత్, మధులు పాల్గొన్నారు.

## ప్రముఖ రైతు నాయకుడు ప్రసాద్‌రెడ్డి మృతికి కొత్వాల సంతాపం



*పాల్వంచ టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*

పాల్వంచ ప్రముఖ రైతు నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నేత గంగుల ప్రసాద్‌రెడ్డి గురువారం అనారోగ్యంతో మరణించారు. పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామంలో ప్రసాద్‌రెడ్డి భౌతిక కాయానికి డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని రైతుల సమస్యల పట్ల, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొత్వాల కొనియాడారు. ప్రసాద్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, గంగుల వేణుగోపాల్‌రెడ్డి, కందుకూరి రాము, గంగుల వెంకటేశ్వరరెడ్డి, సంకా రాము, చంద్రమౌళి, సంగం చారిలు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఆంక్షలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి



*ములకలపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో రూ.40వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి క్యాబినెట్‌లో రూ.31వేల కోట్లు నిర్ణయించి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు మాత్రమే ప్రవేశపెట్టగా ఆఖరుకు రూ.17,900ల కోట్లతో 22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు. మిగిలిన 25లక్షల మంది రైతులకు కూడా రుణమాఫీ రూ.2లక్షలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, శనగపాటి సీతారాములు, పుష్పాల చంద్రరావు, డిఆర్ కొమరయ్య, కోండ్రు సుందర్‌రావు, పురేటి నర్సింహారావు, హనుమంతు, పొక్కిలి రాజు, భూక్యా ధర్మ, ఐతరాజుల నాగేశ్వరరావు, సాయి, భిక్షం, మిరియాల శ్రీనివాస్, వేముల సతీష్, వీరభద్రం, సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి మండల అధ్యక్షుడిగా బండి

*పాల్వంచ టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండల కేంద్రంలోని పుల్లయ్యగూడెం గ్రామంలో కొరివి కృష్ణస్వామి సేవా సమితి ముదిరాజుల ఐక్యత కోసం ముదిరాజ్ సంఘాలు ఆధ్వర్యంలో పాల్వంచ మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బండి నాగ వీరయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిరక చేశారు. ఈ సందర్భంగా బండి నాగ వీరయ్య ముదిరాజ్ మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా రాష్ట్రం అదే విధంగా అధ్యక్షుల ఆదేశాల మేరకు సమస్యలు తీర్చడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో ఈ బాధ్యలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి సత్యం ముదిరాజ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మొక్కలు నాటిన ఎంపీడీవో

*పాల్వంచ టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*



మొక్కని అమ్మలాగా సంరక్షించి పెంచాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడినడ అన్నారు. నాటుదాం ఒక చెట్టు... అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా తోగ్గూడెం, జగన్నాథపురం, కేశవాపురం గ్రామ పంచాయతీల్లో మొక్కలు నాటారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ మంచి కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఇంటి వద్ద, ఒక మొక్క నాటి సంరక్షించాలన్నారు. ఎంపీవో నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శులు సాయిరాం, రవికుమార్, కృష్ణవేణి, ఉపాధిహామీ సిబ్బంది శ్రీను, సుజాత, శంకర్, లక్ష్మీలు పాల్గొన్నారు.

# నేడు శీలం సిద్దారెడ్డి జయంతి వేడుకలు

ఎర్రుపాలెం, ఆగస్టు 22, ప్రభాతవార్త :

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో ప్రజల భాగస్వామ్యంతో ఎన్నో అభివృద్ధి (రహదారులు, భవనాలు, కాల్వలు) పనులు చేయించి ప్రజల మన్ననలు పొందిన జిల్లా తొలి మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, రచయిత, ఏఐసీసీ సభ్యులు, శీలం సిద్దారెడ్డి 97వ జయంతి 23న ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ఆగస్టు 23న 1927న జన్మించిన శీలం సిద్దారెడ్డి ఎన్నో ఉద్యమంలో పాల్గొని జిల్లా, రాష్ట్ర, కేంద్ర రాజకీయాలలోపేరు తెచ్చుకున్న యోధుడు సిద్దారెడ్డి 1965లో ప్రజల భాగస్వామ్యంతో (శ్రమదానం) భీమవరం నుండి ఎర్రుపాలెం వరకు రహదాచి నిర్మించడం, బనిగండ్లపాడులో నీలం సంజీవరెడ్డి పేరుతో రాష్ట్రంలోనే తొలి ఆడి4టోరియం నిర్మాణం, అలాగే బనిగండ్లపాడులో ప్రాథమిక పాఠశాల, ఆస్పత్రి, గ్రంథాలయం, పశు వైద్యశాలకు ప్రజల భాగస్వామ్యంతో భవనాలు నిర్వహించి రాష్ట్రంలో ఒక గుర్తింపు పొందారు. అలాగే తాను రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే ఖమ్మం జిల్లాలో వాగులు, వంకలు ద్వారా వృధాగా పోతున్న నీటిని ఎత్తిపోతల పథకాలు మంజూరు చేసి వందలాది ఎకరాలను సాగు భూమిగా మార్చిన



మేధావి సిద్దారెడ్డి, గతంలో ఎత్తిపోతల పథకాలు గురించి ఏ అధికారికి గానీ... ప్రజలకు గానీ, ప్రజా నాయకులకు గానీ తెలియదు. కేవలం తాను 2ఎకరాలకు నీరు పెట్టి వరి పండించిన సంఘటన ఎత్తిపోతల పథకాలు స్దాపించడానికి ఆ సంఘటన ఎంతో ద్రోహదపడింది. అలాగే 1969లో అప్పటి ప్రభుత్వం జూనియర్ కాలేజీల మంజూరులో శీలం సిద్దారెడ్డి కృషి ఆనాటి విద్యార్ధులకు రాజకీయ నాయకులకు తెలుసు. అయితే బనిగండ్లపాడు లో జూనియర్ కాలేజీ కోసం స్థలం కేటాయించి ప్రజల భాగస్వామ్యంతో భవనాలు నిర్మించిన వ్యక్తి సిద్దారెడ్డి, అలాగే కట్టలేదు ద్వారా వృధాగా పోతున్న నీటిని భీడు భూములకు అందించాలన్న లక్ష్యంతో కట్టలేరు.

నదిపై అడ్డుకట్ట (ఆనకట్ట) నిర్మించి దాదాపు 4700ఎకరాలకు సాగునీరు, పలు చెరువులకు నీటిని నింపి బీడు భూములను సాగు భూములుగా మార్చిన గొప్ప నాయకుడు సిద్దారెడ్డి. మొదటి నుండి విద్య, వైద్యం, త్రాగునీటి రంగాలపై ఎక్కువ మక్కువ చూపేవారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లేని రోజుల్లోనే ఆయన గారి గ్రామంలో పాఠశాల స్దాపించడమే కాక హరిజన, గిరిజన, వెనుకబడిన విద్యార్ధుల కోసం ప్రజల సహాయ సహకారాలతో హాస్టల్ నిర్మించి ఎందరికో విద్య నేర్పిన విద్యావేత్త సిద్దారెడ్డి నిర్మించిన పాఠశాలలో ఐఏఎస్, ఐసీఎస్, ఐఎఫ్ఎనఎస్, డాక్టర్లు, ఇంజనీర్లుతో పాటు వివిధ ఆఫీసులలో జిల్లా అధికారులుగా పనిచేసిన వ్యక్తులు ఈ పాఠశాల హాస్టల్‌లో చదివిన విద్యార్ధులు జిల్లాలో ఎందరో ఉన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో మెట్ట భూములకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో నాగార్జునసాగర్ ఎడమ కాల్వను విస్తరించి మధిర ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారు. సిద్దారెడ్డి తన రాజకీయ జీవితంలో ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా ఎన్నో పదవులు నిర్వహించి కాంగ్రెస్ వాదిగా గుర్తింపు పొంది ఈ ప్రాంత ప్రజలతో పాటు జిల్లా, రాష్ట్ర ప్రజలలో గుర్తింపు పొందిన యోధుడు.

# మీరు వెళ్లొద్దు సార్...

**- ఇక్కడే ఉండి మా పిల్లలకు చదువులు చెప్పండి**
**- బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి గ్రామస్తుల వేడుకోలు**
**- వీడ్కోలు సన్మానం పలికిన ఉపాధ్యాయులు**

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 22 - ప్రభాతవార్త:

మండలంలోని హరియాతండా పంచాయతీ రేగళ్లపాడు పాఠశాల హెచ్ఎం బానోత్ రాములు నాయక్ బదిలీపై వేరే పాఠశాలకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా గురువారం గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు సదరు హెచ్ఎంను సన్మానించి... మీరు వెళ్లొద్దు సార్... మీరుంటే మా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంది... ఇక్కడే ఉండి మా పిల్లలకు చదువులు చెప్పండి సార్... మంచి నడవడిక నేర్పించారు... వారిని సరైన మార్గంలో నడిపించారు... అంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. 2011 నుంచి 2024 వరకు 13 సంవత్సరాలుగా సుధీర్ఘకాలంగా పనిచేసి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని వారు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం భూక్యా బాలాజీ ఆధ్వర్యంలో తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆయనను సన్మానించారు. టీచర్ భావ్‌సింగ్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ బి.కుమార్‌లు వీడ్కోలు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం హెచ్ఎం బాలాజీ గ్రామ పెద్దలు ధరావత్ బాలాజీ, అజ్మీరా కిషన్, రాజేందర్, భావ్‌సింగ్, కుమార్‌లు మాట్లాడుతూ... గుడిలో దేవున్ని...



బడిలో మా సార్‌ని చూశామని, మా పిల్లల తలరాతను మార్చిన మా గురువు, ఆయన దగ్గర ఓనమాలు నేర్చుకున్న మా పిల్లలు అనేక ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగులుగా రాణిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుతున్నారు. తను కొవ్వొత్తిలా కరుగుతూ మా పిల్లలకు వెలుగు నింపిన మా గురువు. మా తండా హృదయాల్లో నిలిచిపోయిన గురువు. మాది మారుమూల గిరిజన తండా మా పాఠశాలకు 2011 వరకు సార్ రాకముందు, మా పాఠశాల నిర్మానష్యుంగా, పడావుబడి పోయి తుమ్మచెట్లు, పాములు, పుట్టలతో ఉరి పశువులకు బందెల దొడ్డిగా ఉన్న బడిని ఆయన బాగు చేశారు. ఆ సమయంలో బదిలీపై వచ్చిన హెచ్ఎం రాములు నాయక్ సార్... పాఠశాలను అభివృద్ధి చేసి చదువు అనే సంపదతో పిల్లల భవిష్యత్తును తీరినచదిద్దానని, అనేక గ్రామసభలు, సమావేశాలు నిర్వహించి మమ్మల్ని చైతన్య పరుస్తూ దసరా, సంక్రాంతి సెలవుల్లో కూడా పాఠశాలకే వచ్చి అభివృద్ధి పనులు చేయిస్తూ పాఠశాలను , ప్రాంగణాన్ని ఒక ఉద్యానవనంగా తీర్చిదిద్దారు. ప్రరైవేట్ పాఠశాలలకు పోయే పిల్లలను సైతం పాఠశాలకు రప్పించి పిల్లలకు టై, బెల్టు, ఐడీ., షూ తనే స్వయంగా ఇప్పించి మా పాఠశాలను కార్పోరేట్ పాఠశాల మాదిరిగా రూపొందించి మా అందరి హృదయాలను గెలుచుకున్నారు. అనంతరం హెచ్ఎంను శాలువ కప్పి జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులు లింగాల పద్మావతిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు, టీచర్లు మోహన్, రాణి, జగదీష్, ధరావత్ రమేష్, నూనావత్ రమేష్‌లు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:

జిల్లాలోని ఆటో డ్రైవర్లు అందరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించి సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లందరికీ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశాలను జారీచేశారు. పాల్వంచ, భద్రాచలం, ఇల్లెందు పట్టణాల్లోని ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పోలీసులు పలు సూచనలు చేశారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణీకుల పట్ల మర్యాదగా ప్రవర్తిసూనత రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలను నడపటం నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఆటో డ్రైవర్లందరూ క్రమశిక్షణ కలిగి ఉండి తమ వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలను ఎల్లప్పుడు తమతోనే ఉంచుకొని పోలీసు వారి జరిమానాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అసాంఘిక



కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కేజీబీవీ పాఠశాల, బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల తనిఖీ



బోనకల్ ఆగస్టు 22, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను గురువారం జాయింట్ కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధనపై పిల్లలతో అర్ధగంట పాటు మాట్లాడారు. అదే విధంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న కారణంగా కేజీబీవీ పాఠశాల, బీసీ వెల్ఫేర్ హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరిశీలించిన పిదప పరిశుభ్రతను చూసి కేజీబీవీ పాఠశాల, బీసీ వెల్ఫేర్ హాస్టల్ సిబ్బందిని అభినందించారు. ఎప్పటికప్పుడు పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, విద్యార్ధులకు ఎటువంటి ఆరోగ్య సమస్య ఉన్న వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి వైద్య పరీక్షలు చేయించాలని , విద్యార్ధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని కేజీబీవీ పాఠశాల, బీసీ వెల్ఫేర్ హాస్టల్ సిబ్బందికి సూచించారు. చాలా దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ చదువుకుంటున్నారని, వారికి ఆరోగ్యపరంగా ఏదైనా సమస్య వస్తే వారి తల్లిదండ్రులకు చెప్పుకుంటారని, కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో తల్లి, తండ్రి, గురువు, దైవమైన అంతా మీరేనని సిబ్బందికి సూచించారు. అదే విధంగా విద్యార్ధులకు మెను ప్రకారం భోజనం పెట్టాలని, ఎప్పటికప్పుడు వేడిగా ఉండే విధంగా భోజనం తయారు చేసి పిల్లలకు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది, విద్యార్దినీలు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయం ఎదుట ధర్నా

జూలూరుపాడు, ఆగస్టు 22 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని కరివారిగూడెంకు చెందిన డ్వాక్రా మహిళలు గురువారం స్థానిక వెలుగు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. బ్యాంకుమిత్ర దుర్గారావు గ్రూప్ డబ్బులు రూ.30 లక్షలు స్వాహా చేశాడని తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. వెలుగు, బ్యాంకు సిబ్బందిని సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. కరివారిగూడెంలో సుమారు 30 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని, వీరంతా గ్రామానికి చెందిన బ్యాంకుమిత్ర దుర్గారావును నమ్మి ప్రతీనెలా బ్యాంకులో జమ చేయాల్సిన డబ్బులను దుర్గారావు బ్యాంకులో జమ చేస్తున్నాడని అనుకొని అతనికి ఇచ్చి ఊరుకున్నారు. అతను డబ్బులను జమ చేయకుండా తన సొంతానికి వాడుకొని ఎలాంటి రశీదులు ఇవ్వకుండా ఎనిమిది గ్రూపులకు చెందిన సుమారు రూ.30 లక్షలను స్వాహా చేశాడని ఆరోపించారు. బ్యాంకు ద్వారా దుర్గారావుకు డబ్బులు చెల్లించండి అని చెప్పారని, బ్యాంకు అధికారుల సూచనర మేరకే తాము దుర్గారావుకు ప్రతీ నెలా డబ్బులు బ్యాంకులో చెల్లించమని ఇచ్చామని వారు పేర్కొన్నారు. డబ్బులు స్వాహా చేసిన దుర్గారావును కఠినంగా శిక్షించి ఆ డబ్బులు రికవరీ ఏయాలని కోరారు.

# ఇష్టమైతే వస్తారు... కష్టమైతే రారు..

**పల్లె దవాఖానాలో వైద్యుల నిర్వాకం**

**మధ్యాహ్నమే గేట్లు మూసివేత**

**పట్టుమని 2గంటలు ఉండే పరిస్థితి లేదు**

**సీజనల్ వ్యాధులతో రోగుల ఇబ్బందులు**

**కనీసం అవగాహన కల్పించని వైనం**

**అధ్వానంగా తయారైన వైద్యుల దుస్థితి**

**పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం**





**చింతకాని, ప్రభాతవార్త**

వర్షాకాలంలో ప్రజలు అధికంగా సీజనల్ వ్యాధుల బారిన పడుతుంటారు. వాతావరణ మార్పులతో తరుచుగా జ్వరం జలుబులతో ఇబ్బంది పడుతుంటారు. ఒక పక్క చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో ప్రజలు మంచాలకే పరిమితం అయి నానా అవస్థలు పడుతుంటే కనీసం పల్లె దవాఖానాలో పనిచేసే వైద్యులకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదు. వారికి ఇష్టం అయి టైం కుదిరితే వస్తారు లేదంటే రారు. గత 2నెలల నుంచి పల్లెల్లో విషజ్వరాలు ప్రబలి చివరికి యువకులు సైతం కర్రలు పట్టుకుని నడిచే పరిస్థితి దాపరించిందంటే పరిస్థితి ఏలా ఉందో అర్థం అవుతుంది. సాధారణంగా సీజనల్ వ్యాధులు వస్తున్నాయంటే పల్లె దవాఖాన వైద్యులు నిత్యం ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించి గ్రామాల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాల్సి ఉంటది.కానీ నేడు పల్లె వైద్యుల పరిస్థితి అందుకు భిన్నంగా ఉండటం పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు. గ్రామస్థాయి వరకూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని మారుమూల ప్రాంతాలకు ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాలు కోట్లకు కోట్లు ఖర్చు పెట్టి పల్లె దవాఖనాలను నిర్వహిస్తుంటే క్షేత్ర స్థాయిలో వైద్యసిబ్బంది మాత్రం అందుకు విరుద్ధంగా అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం పల్లె దవాఖానాను ఏర్పాటు చేసి అక్కడ ఎంబీబీఎస్ వైద్యున్ని నియమించి ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చటమే కాకుండా కనీసం పల్లె దవాఖాన రోగుల్ని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని పలువురు మండిపడుతున్నారు. నాగులవంచ గ్రామ సమీపంలో బుధవారం ఒక వ్యక్తి కళ్ళు తిరిగి బీపీ పెరిగి కింద పడిపోవటంతో స్థానికులు నాగులవంచ పల్లె దవాఖానకు తీసుకెళ్తే అక్కడ వైద్యులు లేరు. ఉన్నటువంటి వారు పట్టించుకునే పరిస్థితి లేదని, ఇక్కడ ఏమి వైద్యం లేదని వెళితే పీఏస్సీకి వెళ్ళండి... లేదా ఖమ్మం వెళ్ళండి... అని ఉచిత సలహాలు, అక్కడ ఉన్నటువంటి వారు చెప్పటం వైద్య వృత్తికి మాయని మచ్చగా మారిందనటంలో సందేహం లేదనిపిస్తుంది. పల్లె దవాఖానాలో కనీసం వైద్యులు ఆడుతూ... పాడుతూ వస్తున్నారు. తప్ప పల్లెలో సేవలు అందించే పరిస్థితి లేదని ఆయ గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పల్లెల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వైద్య రీక్షలు నిర్వహిస్తూ మందులు పంపిణీ చేయవల్సిన పల్లె వైద్యులు కనీసం పట్టుమని పల్లెల్లో గంటపాటు ఉండకపోవడం మధ్యాహ్నాం లోపే ఆయా గ్రామాల్లో ఉన్న పల్లె దవాఖానాలను మూసివేసి ఇష్టారాజ్యంగా వెలుతున్న దౌర్భాగ్యస్థితి దాపురించిందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నపల్లె దవాఖానా వైద్యులపై కొరఢా ఝుళిపించి తగు చర్యలు తీసుకొని మరింత సేవలు ప్రజలకు అందించాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## నేడు పెన్షన్ అదాలత్

**- మాజీ సింగరేణి ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :**



ఈ నెల 23న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు కోల్‌మైన్స్ ప్రావిడెంట్‌ఫండ్‌పై పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మాజీ సింగరేణి ఉద్యోగులు పెన్షన్ అదాలత్‌ను సద్వి నియోగం చేసుకోవాలని ఉదయం 11గంటలకు పెన్షన్ అదాలత్ కార్య క్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మణుగూరు ఏరియా మాజీ సింగరేణి ఉద్యోగులు పొందుతున్న పెన్షన్‌కు సంబంధించి ఏమైనా సమ స్యలు, అభ్యంతరాలు ఉన్న ఎడల అదాలత్‌లో పరిష్కరించు కోవచ్చు నని సంబంధిత దృవీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పీకేఓసీ ఏజెంట్ ఆఫీసు కాన్ఫిరెన్స్ హాలు నందు గురువారం గైర్హాజరు ఉద్యోగులకు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అన్నిగనులు, డిపార్ట్‌మెంట్ల నందు విధులకు గైర్హాజరవుతున్న 72మంది ఉద్యోగులను గుర్తించి వారి కుటుంబసభ్యులతో సహా కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, డీజీఎంలు వెంకట్రావు, ఎస్.రమేష్, డాక్టర్ శేషగిరిరావు, పర్సనల్ ఆఫీసర్లు రామేశ్వరరావు, ఓంకారిబాపు, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నాయకులు వి.కృష్ణంరాజు, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో భూ వివాదం



**రెండు గిరిజన వర్గాల మధ్య ఘర్షణ**

**రాజకీయ అండతో పెత్తనం చెలాయిస్తున్న ఓ వర్గం**

**సీఐ రంగ ప్రవేశంతో తప్పిన పెను ప్రమాదం**

**సత్తుపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో రెండు గిరిజన వర్గాల మధ్య భూ వివాదం గత కొంత కాలంగా కొనసాగుతున్నా ఈ రెండు వర్గాల మధ్య ఈ వివాదం పరిష్కారం కాకుండా తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఓ వర్గం రాజకీయ అండతో మరో వర్గంను తొక్కుతూ అట్టి భూమిపై పెత్తనం చెలాయిస్తూ వస్తుంది. రాజకీయ అండదండలు ఉన్న వారిదే రాజ్యం అన్నతంతుగా సాగిస్తున్న ఓ వర్గం తీరును ఎండగట్టాలని మరో వర్గం ప్రణాళికా బద్దంగా గంగారం గ్రామ సమీపంలో ఉన్న భూముల వద్దకు గురువారం వెళ్లడం జరిగింది. ఇట్టి ప్రదేశం వద్ద రెండు గిరిజన వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం జరిగే ప్రమాదం ఉందని పోలీసులకు సమాచారం రావడంతో పట్టణ సీఐ టి. కిరణ్ తన సిబ్బందితో హుటాహుటిన ప్రదేశం వద్దకు వెళ్లి ఇరు గిరిజన వర్గాలవారికి సర్ది చెప్పి పెను ప్రమాదంను నివారించగలిగారు. పోలీసులు ఏ మాత్రం ఆలస్యం చేసినా ఈ ప్రదేశంలో రెండు గిరిజన వర్గాల మధ్య పెద్ద ఘర్షణ వాతావరణం చోటు చేసుకునేదని గ్రామంలోని గట్టు బజారుకు చెందిన గిరిజన వర్గం వ్యక్తం చేసింది. గత పదేళ్తుగా రాజకీయ అండతో 125 ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ అన్ని రకాలుగా అనుభవిస్తూ మరో వర్గంను తొక్కేస్తుందని గంగారం గట్టు బజారుకు చెందిన గిరిజన వర్గీయులు ఆరోపిస్తున్నారు. ట్రైబుల్ జాయింట్ ఫార్మింగ్ కోపరేటివ్ సొసైటీ పేరుతో 50 మంది గిరిజనులకు ఇచ్చిన 125 ఎకరాల భూమి కేవలం 25 మంది గిరిజనులు ఒక వర్గంగా ఏర్పడి రాజకీయ అండతో మిగతా 25 మంది గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని గట్టు బజారు గిరిజనులకు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ బైలా ప్రకారం తీర్మాణం చేయాల్సి ఉండగా, పాత కమిటీ రద్దైనా, కొత్త కమిటీ ఎన్నుకోకుండా ఆవర్గం పెత్తనం చెలాయిస్తుందని గట్టు బజారుకు చెందిన గిరిజనులు ఆరోపిస్తున్నారు.

### గిరిజన సొసైటీ పేరుతో ప్రభుత్వం ఇచ్చిన భూమి

సత్తుపల్లి మండలం, గంగారం గ్రామానికి చెందిన నిరక్షరాశ్యులైన ఆదివాసీ గిరిజన బిడ్డలు అభివృద్ధి చెందాలని దాదాపు 40 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా స్వర్గీయ జలగం వెంగళరావు ట్రైబల్ జాయింట్ ఫార్మింగ్ కోపరేటివ్ సొసైటీగా ఏర్పాటు చేసిన 50 మంది గిరిజన సభ్యులకు సర్వే నెంబర్ 40లో 215 ఎకరాల భూమిని నాడు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఒక్కో గిరిజనుడికి రెండు మరియు రెండున్న ఎకరాల చొప్పున మొత్తం 125 ఎకరాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమిలో ఆ నాడు గిరిజనులు ఉమ్మడిగా పదేళ్లపాటు మెరక పండలైన జొన్నలు, మొక్క జొన్నలు, కందులు, పెసర్లు వేసి సాగు చేసుకున్నారు. ఐటిడిఏ ద్వారా కూడా ఇట్టి భూమిలో సాగునీటి కోసం ఐడిసి బోరును ఏర్పాటు చేయడం జరిగింది. కొంత కాలానికి ఇట్టి బోరు పాడవడంతో వ్యవసాయం చేయకుండా వదిలేయడంతో పెద్ద పెద్ద పిచ్చి చెట్లు మొలచి భయంకరంగా తయారైంది.

### ఐదు బోర్లు వేసిన ఆంధ్రా రైతులు :

ఐడిడి బోరు చెడిపోయి పిచ్చి మొక్కలున్న ఇట్టి భూమిని ఆంధ్రా ప్రాంతానికిచెందిన బాబ్జీ అనే రైతుకు ఇరు వర్గాలకు చెందిన గిరిజనులు ఒక్కటై పదేళ్లపాటు కౌలుకు ఇవ్వడంతో ఆయన పై భూమిని శుభ్రం చేసి ఐదు బోర్లు వేసి విద్యుత్ సౌకర్యం కల్పించారు. పది సంవత్సరాలు అరటి తోటలు వేసి సాగు చేసిన ఆంధ్రా రైతు పై భూమిలో ఐదు బోర్ల ద్వారా నీటిని పుష్కలంగా అందించారు. అడవిగా మారిన ఇట్టి భూమిని ఆంధ్రా రైతు నీటిగా శుభ్రం చేసి వాణిజ్య పంటలు సాగు చేసినప్పటికీ గిరిజనులలో కొందరికి ఆవ పుట్టి 25 మంది కలిసి ఒక వర్గంగా ఏర్పడ్డారు. అప్పటి నుండి మరో 25 మంది ఒక వర్గంలా, ఇలా గిరిజనులు రెండు వర్గాలుగా ఏర్పడి ఈ భూమిపైకి వచ్చినప్పుడల్లా ఇరు వర్గాల మధ్య కొన్ని సంవత్సరాలుగా గొడవలు



జరుగుతున్నాయి. గిరిజన సొసైటీకి ఇచ్చిన ఇట్టి భూమిని గతంలో పని చేసిన కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి సర్వే చేయించగా, 141 ఎకరాలుగా ఉన్నట్లు తేలిందని గిరిజనులు తెలిపారు. గిరిజన సొసైటీకి ఇచ్చిన ఇట్టి భూమిని కమిటీ ఆ ధ్వర్యంలో నిర్వహించుకోవాల్సి ఉంది. కానీ గిరిజన సొసైటీ ప్రకారం పాత కమిటీ రద్దైందని కొత్త కమిటీ ఏర్పాటు కావాలని ప్రతీది కమిటీ బైలా ప్రకారం తీర్మాణాలు చేసి నడుచుకోవాల్సి ఉండగా, పాత కమిటీ వారు రాజకీయ అండదండలతో ఇంకా పెత్తనం చెలాయిస్తుందని గట్టు బజారుకు చెందిన గిరిజన వర్గం , కొమరం భీం కాలనీకి చెందిన గిరిజన వర్గాలు ఖమ్మం డీసీవోను కోరుతున్నాయి.

### సీఐ వివరణ :

మండల పరిధిలోని గంగారం గ్రామ సమీపంలో సర్వే నెంబర్ 40 లో గిరిజన సొసైటీ పేరుతో ఇచ్చిన 125 ఎకరాల స్థలంలో రెండు గిరిజన వర్గాల మధ్య ఘర్షణ వాతావరణంను సకాలంలో వెళ్లి రెండు వర్గాల వారికి సర్ది చెప్పి నివారించగలిగానని సిఐ టి.కిరణ్ చెప్పారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు పూర్తయిన తరువాత అ్ధికారులు కొత్తగా పంటలు సాగు చేయండని, అధికారులు అనుమతులు లేకుండా ఎవరూ కూడా పై భూముల్లోకి వెళ్లవద్దని సీఐ కిరణ్ చెప్పారు. ఈ విషయం ఖమ్మం డిసీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని సీఐ తెలిపారు.

# రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి





ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: బేషరతుగా రైతులకు 2లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ధర్నాలు, రాస్తారోకోలు గురువారం నిర్వహించారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హామీని విస్మరించి రుణమాఫీ చేయడం లేదని బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై సంధించారు. రకరకాల కొర్రీలతో రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని తుర్పారపట్టారు. జిల్లాలో 30శాతం కూడా రుణమాఫీ జరగలేదని, రుణమాఫీ కోసం రైతులు బ్యాంకులు చుట్టూ, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. 30 శాతం రుణమాఫీ చేసి నూరుశాతం రుణమాఫీ చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేస్తున్నారని విమర్శించారు. రైతులను రుణ విముక్తులను చేసేంత వరకు ఈ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఖమ్మం నియోజకవర్గంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ గ్రామం వద్ద రోడ్డుపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. తదనంతరం ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో ఏ ఒక్కటి కూడా సరిగ్గా అమలు పర్చలేదని, ఈ ప్రభుత్వానికి పాలించే అర్హత కోల్పోయిందన్నారు. రైతులకు రుణమాఫీ అయ్యేంత వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో లక్ష రూపాయల రుణమాఫీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామని ఇప్పుడు ప్రభుత్వమే కావాలని రకరకాల నిబంధనలు విధించి రుణమాఫీ కాకుండా అడ్డుపడుతుందని విమర్శించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలు వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు. అలాగే కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అమరవీరుల స్థూపం వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. పినపాకలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఇల్లందులో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, అశ్వరావుపేటలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మధిరలో మాజీ జెడ్పి చైర్మన్ కమల్‌రాజ్ ఆధ్వర్యంలో, భద్రాచలం పట్టణంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సత్తుపల్లి కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలో పాల్గొన్నారు. పాలేరు, కూసుమంచి, వైరా, జూలురుపాడు కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## జిల్లా సహకార అధికారిగా గంగాధర్

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: ఖమ్మం జిల్లా సహకార అధికారిగా జి.గంగాధర్ నియమితులయ్యారు. రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ అసిస్టెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రఘునందన్‌రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రేరా ( రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ) జాయింట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న జి.గంగాధర్‌ను ఇక్కడ బదిలీ చేశారు. గతంలో జిల్లా సహకార అధికారిగా పనిచేసిన మురళీధర్‌రావు జులై నెలలో ఉద్యోగ విరమణ చేయగా ఇన్నాళ్లు భద్రాద్రి జిల్లా సహకార అధికారి కుర్సిద్ ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఈ స్థానంలో కొత్తగా గంగాధర్ నియమించారు.

## హ్యూమన్ రైట్స్ కన్వీనర్‌గా న్యాయవాది కండె

ఖమ్మం లీగల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:



ఖమ్మం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఖమ్మం బార్ అసోసియేషన్ కండె వెంకటేశ్వర్లరావును కన్వీనర్ లీగల్ హ్యూమన్ రైట్స్, ఆర్‌టిఐగా నియ మిస్తూ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ గురువారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకం పట్ల రాహుల్‌గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## 25న స్వరసుధ సినీ సంగీత గాన లహరి

ఖమ్మం కల్చరల్, ఆగస్టు 22,ప్రభాతవార్త: మ్యూజిక్ అసోసియేషన్ సమర్పణలో సంగీత గాన లహరి ఈనెల 25న ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని సంస్థ అధ్యక్షులు మ్యూజిక్ డైరెక్టర్ కొమ్మరాజు మాధవరావు తెలిపారు. బుధవారం ఇందుకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ప్రముఖ గాయకులు బాల కామేశ్వరరావు, రేవతి,శ్రీనివాసరావు, దాస భాస్కర్‌తో పాటు స్థానిక గాయకులు గాన విభావరిలో మధుర గీతాలనరు ఆలపిస్తారని పేర్కొన్నారు. సంస్థ గౌరవాధ్యక్షురాలు డా.వసం కృష్ణవేణి అధ్యక్షతన జరిగే సభా కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఈ సోమశేఖరశర్మ ముఖ్య అతిథిగా పాల్గొంటారని వివరించారు. అనంతరం ప్రముఖ రచయిత ఆకాశవాణి గాయకులు చిమ్మపుడి శ్రీరామ్మూర్తి, దాస భాస్కర్‌లను గౌరవంగా సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు



### మాతృశిశు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదానం

ఖమ్మం కల్చరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త: నగరంలో గురువారం మెగాస్టార్ చిరంజీవి 69వ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా తెలంగాణ చిరంజీవి యువత ఖమ్మం జిల్లా అధ్యక్షులు వీరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. మొదట శ్రీనివాస థియేటర్ నందు కేక్ కటింగ్ తర్వాత మాతృ శిశు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని అలాగే మెగాస్టార్ చిరంజీవి వశిష్ట కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం విశ్వంభర సూపర్ బంపర్ హిట్ ఐ ఆ మూవీ వేడుకలను ఫ్యాన్స్ మధ్యలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ సాధిక్‌అలీ, గంగిశెట్టి శ్రీనివాస్, సూరజ్, మహేష్, రామ్‌చరణ్ ఫ్యాన్స్ నగర అధ్యక్షులు కొమ్ము విజేత, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జిల్లా అధ్యక్షులు గద్దం మహేష్, లక్ష్మణ్, జివిఎల్ నర్సింహారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడి కార్డులు ఆవిష్కరణ

ఖమ్మం, ఆగస్టు 22, ప్రభాతవార్త: ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడీ కార్డులను డిఎంఅండ్‌హెచ్‌ఓ వరికుంట సుబ్బారావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిలు



గురువారం ఆవిష్కరించారు. ఈ ఐడి కార్డును కలిగి ఉండటం వల్ల మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ మంచి సపోర్ట్, గుర్తింపు లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటూ కాపాడుకుంటా

### - జిల్లా ప్రజలకు రుణపడి ఉంటా

### - అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

పినపాక, ఆగస్టు 22 - ప్రభాతవార్త:



జిల్లా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొదెం వీరయ్య సన్మాన కార్యక్రమంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దుగినేపల్లి గ్రామం నుంచి కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పొదెం వీరయ్య పూలమాల వేసి నివాళుల ర్పించారు. భారీ కాన్వాయ్‌తో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన బయ్యారం క్రాస్‌రోడ్‌కు చేరుకొని దివంగత నేత మాజీ సీఎం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇ బయ్యారం క్రాస్‌రోడ్‌లో ఉన్న పార్టీ కార్యాలయానికి మేళతాళాలతో బాణసంచాలు నడుమ చేరుకు న్నారు. ఆత్మీయ సమ్మేళనానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ నాథం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ... తనను జిల్లా ప్రజలు ఎంతో ఆదరించారని, వారికి ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. జిల్లా ప్రజలతో తనకెంతో అవినాభావ సంబంధం ఉందని అన్నారు. ప్రజలు ఏ క్షణమైనా తన అవసరం ఉన్నప్పుడు తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని అన్నారు. కష్టం వచ్చినా వారిని తన సొంత బిడ్డలా కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో రాహుల్‌గాంధీని దేశ ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పెట్టుకొని అందరూ కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## పొదెంను ఘనంగా సన్మానించిన దోసపాటి

అశ్వాపురం,ఆగస్టు22,ప్రభాతవార్త.



రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,మాజీ భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్యను గురువారం దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఘనంగా సన్మానించారు.పొదెం వీరయ్య చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఆయనను పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య,సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,ఓరుగంటి రమేష్,చెంచల రాము నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :



మండల ంలోని గుట్టమల్లారం గ్రామం రైతువేదిక ఆవరణంలో గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వనమ హోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని వ్యవసాయశాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కొమరం లక్ష్మణరావు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లాభాలవాటాను ప్రకటించాలి

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :



సింగరేణి సంస్థ యాజమాన్యం 2023-24 ఆర్థిక సంవత్సరానికి వార్షిక లాభాలవాటాను ప్రకటించాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం పీవీకాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడారు. వార్షిక ఉత్పత్తి ప్రకటనపై ఉన్న శ్రద్ధ లాభాలవాటా ప్రకటనపై యాజమాన్యానికి ఆలోచనేలేదని అన్నారు. ఇప్పటికైనా కోల్‌బెల్ట్ ఏరియాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అన్ని ఏరియాల నాయకులు లాభాలవాటాపై నోరువిప్పాలని అన్నారు. సకాలంలో లాభాలు ప్రకటించి సింగరేణి ఉద్యోగులకు అందేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :** పినపాక నియోజకవర్గ పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో గురువారం మణుగూరు పట్టణంలో పద్మవిభూషన్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మణుగూరు ఫారెస్ట్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. తొలుత కేక్ కట్‌చేసి అభిమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, బేతంచర్ల వెంకటేశ్వర్లు, పవన్‌కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు సురేంద్రపటేల్, ప్రదీప్‌కుమార్, బత్తుల అనిల్‌కుమార్, జట్టి యుగేందర్, పోట్ల శేఖర్, తమ్మల్ల ముకుందరావు, పుప్పాల వెంకటేశ్వరరావు, లక్ష్మీశెట్టి ప్రసాద్, రాంచందర్, లిఖిత్, గణేష్, భద్రం, రాము, బాలయ్య, నర్సింహా, బాలా తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ ఆంక్షలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :



రాష్ట్రప్రభుత్వం రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలో బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ప్రదర్శన, ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చినమాట తప్పిందని, రైతులను నిలువునా మోసం చేసిందని అన్నారు. రుణమాఫీకి బడ్జెట్‌లో రూ.31వేల కోట్లకు ఆమోదం తెలిపి రూ.18వేల కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. ఆంక్షలతో రైతులను మోసం చేసినందుకు రాష్ట్రప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ఒట్లువేసి అమలుచేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి దైవద్రోహానికి పాల్పడ్డారన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వ మెడలువంచి రైతులందరికీ రుణమాఫీ చేయిస్తామని అన్నారు. రాష్ట్రంలో కేవలం 22లక్షలమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని, మిగిలిన రైతులకు కూడా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తొలుత మణుగూరు బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనచేసి ధర్నా నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తబొగ్గుగనులు ప్రారంభించాలి

**- పినపాక ఎమ్మెల్యేకు ఇఫ్టూ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొత్తబొగ్గుగనులు ప్రారంభించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియాలో సింగరేణి పరిరక్షణకు కొత్తబావులు ఎంతో అవసరమని, ఇప్పుడు ఉన్న బొగ్గు గనుల్లో బొగ్గు నిల్వలు తరిగిపోయే అవకాశం ఉన్నందున కొత్తగనులు ప్రారంభించాలనే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు నాసర్‌పాష, ఎం.నాగేశ్వరరావు, ఎ.మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీహాలు స్టేజీకి మరమ్మత్తులు చేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఏఐటీయూసీ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని కమ్యూనిటీహాలు ముందు ఉన్న స్టేజీకి మరమ్మతులు చేయాలని కోరుతూ గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆవుల నాగరాజు, ఆదెర్ల సరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- డాక్టర్ నిషాంత్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బెస్తగూడెం, బీసీకాలనీ, శాంతినగర్ గ్రామాల్లో నిర్వహించిన హెల్త్‌క్యాంపుల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది అనసూర్య, రాంప్రసాద్, రాధ, సుజాత, శైలజ, కౌసల్య, మనీష, ప్రియాభారతి తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌డీసీ చైర్మన్ పొదెం వీరయ్యకు ఘనస్వాగతం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :



మణుగూరు పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ, ఆదివాసీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్(ఎఫ్‌డీసీ) పొదెం వీరయ్యకు గురువారం ఘనస్వాగతం పలికారు. అటవీశాఖ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా పొదెం వీరయ్య పదవీబాధ్యతలు స్వీకరించి తొలిసారిగా మణుగూరు పట్టణానికి విచ్చేయడంతో పెద్దసంఖ్యలో కాంగ్రెస్‌పార్టీ, ఆదివాసీసంఘాల నాయకులు, అభిమానులు తరలివచ్చి స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. తొలుత ఎఫ్‌డీసీ చైర్మన్ పొదెం వీరయ్య డాక్టర్ బీఆర్.అంబేద్కర్, కొమరంభీమ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, డాక్టర్ చందా సంతోష్‌కుమార్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, సాయినేని వెంకటేశ్వరరావు, మానుకొండ రఘురాం, ప్రసాద్, వీరభద్రం, సమ్మయ్య, ఆదివాసీ సంఘాల నాయకులు ఆలెం కోటి, వర్సా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ వర్తింపజేయాలి

అశ్వాపురం,ఆగస్టు22,ప్రభాతవార్త.



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర రైతులందరికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాలమేరకు,పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సూచనలతో గురువారం పార్టీ మండల నాయకులు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బేషరతుగా రైతులందరికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని,కుంటి సాకులతో కాలయాపన చేయడం సరికాదని,వరంగల్ రైతు డిక్లరేషన్‌లో 40వేల కోట్ల రూపాయలు రుణమాఫీకి ప్రకటించిన ప్రభుత్వం 18వేల కోట్ల రూపాయలతో సరిపెట్టడం సమంజసం కాదని,రైతు బంధు నిధులనే రుణమాఫీకి వినియోగించినట్లు తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్ఐ రాజేశ్వరరావు,మండల వ్యవసాయాధికారి సాయిశంతన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ధర్నాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, సీనియర్ నాయకులు కొల్లు మల్లారెడ్డి, జాలె రామకృష్ణారెడ్డి,ధైద నారాయణరెడ్డి,కందుల కృష్ణార్జునరావు, మేడవరపు సుధీర్,వెన్న అశోక్‌కుమార్ అనేకమంది పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు రుణ మాఫీ బోగస్





ఇల్లెందు , ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం భోగస్ ప్రచారలు చేస్తుందని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్ల బీఆర్ ఫౌండర్ దిండిగాల రాజేందర్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమానలు నిర్వహించరు. ముందుకు జగదాంబ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అక్కడ ఇనుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ద్విచక్రవాహన ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరికీ రుణమాఫీ చేస్తే రాష్ట్రంలో రైతులు ఎందుకు ఆందోళనలు ధర్నాలు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల ఆంధోళనలు కానరావడం లేదా అన్ని అడిగారు. ఎన్నికల సమయంలో రైతులకు దొంగ హామీలను ఇచ్చి రైతులను మోసగించారని రాష్ట్రంలో సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించి నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రైతు రుణమాఫీపై సంబురాలు జరుపుకోవడం బాధాకరమని రైతలు ఆందో ళలపై ఏం జవాబు చెప్తారని ప్రశ్నించారు. రుణమాఫీ అమలు కాని రైతులకు వెంటనే కటాఫ్ తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు అనేక బ్యాంకులతో సగం వరకు రైతుల రుణం మాఫీ కాలేదని వెంటనే ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని అన్నారు. లేని పక్షంలో రుణమాఫీ కానీ రైతులతో కలసి ఆందోళనలు ఉధృతం అన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరిత సత్యనారాయణ, ఎస్. రంగనాత్, ఇల్లెంద మండల అధ్యక్షుడు శీలం రమేశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటిరేణుక, మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, భావుసింగ్, జబ్బార్, అబ్దుల్‌నబి, గిన్నారపు రాజేశ్, శ్రీను, వసంతరావు, సంద ప్రశీణ్, కడకంచి వీరస్వామి, చాంద్‌పాషా, శ్రీను, రామ్‌లాల్, పీకే శ్రీను, బబ్లు, వార్డు కౌన్సిలర్లు కడకంచి పద్మ, తార, దేరంగుల పోశం, మరిప్రసాద్‌యాదవ్, ఆదూరి రవి, ఘాజీ, నెమలి ధనలక్ష్మి, చంద్రావతి, నారాయణమ్మ, భవిని, యువజన నాయకులు పాలడుగు రాజశేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# పీవోడబ్ల్యూ రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం ప్రదర్శన



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఆగష్టు 31వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన రాష్ట్ర పీవోడబ్ల్యూ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లెందు పట్టణంలో బారీ ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, ఆమ్‌బజార్ మీదుగా నాయకులు ప్రదర్శన నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ఈ సందర్భంగా పీవోడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కల్తి కోటమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికలు, చిన్నారు, వృద్ధులు అనే తేడా లేకుండా అత్యాచారాలు, హత్యలు ఎక్కువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాద భాజపా ప్రభుత్వం మణిపూర్‌లో రెండు తెగల మధ్య చిచ్చు పెట్టి సమాజం తలదించుకునేలా నగ్న ప్రదర్శన చేశాయని విమర్శించారు. మెడికోపై అత్యాచారం చేసి హత్యచేసిన మృగాలను వెంటనే పట్టుకుని శిక్షించి బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ, మహిళలపై జరుగుతున్న దాడులపై రాష్ట్ర మహాసభలో చర్చించి ఆందోళనలకు భవిష్యత్తు ప్రణాళికలు ప్రకటిస్తామని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న సభలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కల్తీ సుభద్ర, సోమ వినోద, వాంకుడోత్ సరోజని, మంగలత, పూనెం మంగ, బుగ్గి సుభద్ర, చందక్రళ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చరల్యే: డీఎప్పీ చంద్రబాను



ఇల్లెందు, ప్రభాతవార్త:

వాహనదారులు, ఆటో డ్రైవర్లు విధినర్వహనలో ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుంటే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను హెచ్చరించారు. గురువారం స్థానిక కొత్తబస్టాండ్ వద్ద ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు ను ఏర్పిటు చేశారు. ఈ సదర్భంగా డీఎస్పీ చంద్రబాను మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబందనలపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ను ఏరాపటు చేసినట్లు తెలిపారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు వాహనం నడిపే క్రమంలో హెల్మెట్ ధరించాలన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తేనే లైసెన్సు లను, ఇన్సు రెన్స్ పత్రాలను ఆటోలో కలిగి ఉండాలని, యూనిఫాంను కచ్చితంగా దరించాలన్నారు. పాదచారులు రహదారులు క్రాస్ చేసే సమయంలో జాగ్రత్తలను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పదంగా ఎవరైనా ఆటోలో సరుకు రవాణా చేస్తున్నట్లు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆటో టాప్ నెంబర్లను, హెల్ప్‌లైన నెంబర్లను కచ్చితంగా కలిగి ఉండాల్సి ఉందేనని స్థానిక పోలీస్ స్టేషన్ నెంబర్లను కలిగి ఉండాలన్నారు. మాద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డా, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించాల్సి ఉదేన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం జరిగేవరకు పోరాడుదాం

### -బార్ అసోసియోషన్ మాజీ అధ్యక్షుడు దంతాల ఆనంద్



ఇల్లెందు , ప్రభాతవార్త:

వెనెకబడిన తరగతుల బీసీలకు న్యాయం జరిగేవరకు బీసీ న్యాయవాదులందరూ పోరాటం చేస్తూనే ఉండాలని ఇల్లెందు బార్ అసోసియోషన్ మాజీ అధ్యక్షుడు సీనియర్ నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం స్థానిక న్యాయస్థానం ఆవరణలో బీసీ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచినా వెనకబడిన తరగతుల బీసీలకు నేటికి అన్యాయమే జరుగుతుందని అన్నారు. మండల కమిషన్‌ను సమర్పించి 40 సంవతసరాలు గడిచినా నేటికీ బీసీలకు న్యాయం జరగకపోవడం బాధాకరమన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఈ నెల 25వ తేదీన హైదరాబాద్ జవహార్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగే ఓబీసీ రాష్ట్ర న్యాయవాదుల సదస్సులో న్యాయవాదులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భవిష్యత్తులో బీసీలకు జరిగే అన్యాయాలపై, ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పప్పుల గోపినాథ్, పి. బాలకృష్ణ, జన్ను ఐలయ్యా, పెద్దూరి వెంకట నరసయ్యా, మామిడి సత్యప్రకాశ్, కలవల సుధాకర్, ఎస్. కే. యండి ఖాసీం, యుగందర్, ఎస్. బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఏడిఏను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఇల్లెందు, ఆగస్టు 22, పభాతవార్త:

ఇల్లెందు డివిజన్ వ్యవసాయ అధికారి(ఏడిఏ)గా బాధ్యతలు స్వీకరించిన జి. లాల్‌చంద్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగళ్ల మాధవరావు, డిసిసిబి జిల్లా డైరెక్టర్ జనగం కోటేశ్వరరావులు గురువారం ఏడిఏ కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వాసవిరాణి, ఏఓ సతీష్, అధికారులు రమాకృష్ణ, యశ్వంత్, వంశీ, సందీప్, ప్రవీణ్, రేవతి తదితరులున్నారు.

### ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



ఇల్లెందు, ఆగస్టు 22, పభాతవార్త:

మండలంలోని సుభాష్‌నగర్ పంచాయతీలో గల పింగళిహోండా షోరూంలో గురువారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సిని హీరో చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పింగళి నరేష్ మాట్లాడుతూ పద్మవిభూషణ్ చిరంజీవి పేద ప్రజల కోసం చారిటబుల్ ట్రస్ట్, బ్లడ్ బ్యాంక్, ఆక్సిజన్ బ్యాంక్ లాంటీ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కోనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు పులి సైదులు, చందర్, చిల్లా శ్రీనివాస్, మాధవ్, హరి, సతీష్, రామకృష్ణ, కోటి తదితరులున్నారు.

### గృహజ్యోతి పథకానికి మరో అవకాశం

ఇల్లెందు, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు కల్పిస్తున్న ఉచిత 200 యూనిట్ల విద్యుత్తు అర్హులుగా లబ్ధిపొందనటు వంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి పథకం అందని వారు కరెంటు మీటర్ నెంబర్‌ను మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపానల దరఖాస్తు ఫారంలో ఎంటర్ చేయాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తులో కరెంట్ మీటర్ నెంబర్ ఎంటర్ చేయకపోవడం వల్ల అనేక మంది అనర్హులుగా గుర్తింప బడ్డారని అటువంటి వారి సమస్యను తెలుసుకున్న ప్రభుత్వం మరోమారు అవకాశం కల్పించినట్లు తెలిపారు. అర్హులైన అనర్హులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ రైతు రుణమాఫీ ఒక పెద్ద మోసం

## ధర్నాలో మెచ్చా నాగేశ్వరరావు

*దమ్మపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమస్యలపై వినతిపత్రాలను మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం మెచ్చా మాట్లాడుతూ మాయమాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదన్నారు. దేవుళ్ల సాక్షిగా ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని చెప్పి మాట ఇచ్చి



నేడు కనీసం 40శాతం కూడా రుణమాఫీ చేయలేదన్నారు. చేయకపోగా క్లారటీలేని పరిపాలనతో ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని పరిపాలన చేతకాకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని లేదా విహార యాత్రలు చేయాలన్నారు. అధికారం ఉనా ్న లేకున్నా ప్రజల తరపున బిఆర్ఎస్ ఎప్పుడూ ఉంటుందని ఉద్యమాలు, పోరాటాలు పార్టీకి కొత్తేమి కాదన్నారు. వెంటనే ఇచ్చిన మాట



ప్రకారం రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం, దొడ్డ రమేష్, గాజుబోయిన ఏసుబాబు, దారా యుగందర్, అంకత ఉమా మహేశ్వరరావు, రావుల శ్రీను, యార్లగడ్డ శ్రీను, వీరయ్య, పాకనాటి శ్రీను, కూకలకుంట కిషోర్, బుడే, అబ్దుల్‌జిన్నా, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అబద్దాలకు హద్దు లేకుండా పోయింది

## ఎన్నికల్లో చెప్పింది ఒకటి చేసేది మరొకటి ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి -మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వంలో అబద్దాలకు హద్దు లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రం అశ్వారావుపేటలో రైతులకు రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా రూ.2లక్షలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న మెచ్చా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో



వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అబద్దాలకు హద్దు లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది రూ.40వేల కోట్లు, కేబినేట్‌లో చెప్పింది రూ.31వేల కోట్లు, మొన్న ప్రకటించింది రూ.17900ల కోట్లు, వాస్తవానికి మాత్రం రుణమాఫీ చేసింది రూ.7500ల కోట్లు అని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో రైతురుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఏక కాలంలో రుణమాఫీ అని మొత్తం మూడు విడతల్లో మమ అనిపించారని సాకులు చెప్తూ రైతులను తిప్పలు పెడుతున్నారని అన్నారు. దీంతో బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ రైతులు తిరగలేక



అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దీని ఫలితం చూస్తారని ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కావున ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేయాలని లేకుంటే మా పోరాటం ఆపమని కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మాజీ వైస్ ఎంపిపి చిట్లూరి ఫణీంద్ర, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, జుజ్జూరపు వెంకన్నబాబు, మోహన్‌రెడ్డి, మోహన్, బజారయ్య, రాంబాబు, సూరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై బీఆర్ఎస్ నేతల ఆందోళన

## - ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి - తహసీల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించిన నాయకులు

*చంద్రుగొండ, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేడు షరతులతో కూడిన రుణమాఫీ ప్రకటించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రమం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రమైన చంద్రుగొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలు మాఫీ చేయాలని



డిమాండ్ చేశారు. ప్రధాన సెంటర్ నుంచి రాస్తారోకో చేసి ర్యాలీగా ఏపీజీవీబీ బ్యాంకు ఎదుట ఆందోళన నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నా రని, నాయకులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణాల పేరుతో వృద్ధాప్య పింఛన్లు, బ్యాంకు అకౌంట్లు, ఓల్డ్‌లో పెట్టడం ద్వారా వృద్ధులు, డబ్బులు రాక ఆందోళన చెందుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన బ్యాంకు మేనేజర్ ప్రభుత్వం నుంచి సరైన ఆదేశాలు వచ్చే వరకు రైతు రుణాలపై మాట్లాడనన్నారు. అలాగే ఏ అకౌంట్‌ను కూడా హోల్డ్‌లో పెట్టనని హామీ ఇచ్చారు. దీంతో అక్కడి నుంచి వెనుతిరిగి రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి నిరసన తెలిపారు. తహసీల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. రైతు వేదిక



వద్దకు చేరుకొని రైతులతో కలిసి రైతు వేదిక ముందు నిరసన తెలిపారు. వ్యవసాయ అధికారులకు రైతులపై ఎలాంటి షరతులు విధించకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గానుగపాడు, గుంపెన సహకార సంఘాల సొసైటీ వైస్ చైర్మన్లు, భూపతి ధనలక్ష్మి, నల్లమోతు వెంకటనారాయణ, దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, సొసైటీ డైరెక్టర్ ఉన్నం నాగరాజు, జిల్లా నాయకులు మేడా మోహన్‌రావు, నరుకుల్ల సత్యనారాయణ, వాసు, గాదె లింగయ్య, గ్రామ శాఖల అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, మారుతి సత్యనారాయణ, భూపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## పేట ఏరియా ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ సేవలు

### సూపరింట్‌డెంట్ డాక్టర్ రాధా రుక్మిణి

*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో గల ఉచిత డయాలసిస్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలని ఆసుపత్రి సూపరింట్‌డెంట్ డాక్టర్ రాధా రుక్మిణి తెలిపారు. గురువారం ఓ ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ఎంతో ఖర్చుతో కూడిన డయాలసిస్ సేవలను ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల కోసం స్థానిక వైద్యశాలలో ఉచితంగా అందిస్తుందని అన్నారు. కావున కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే స్థానిక వైద్యశాలలో కిడ్నీ వ్యాధితో రోగులు డయాలసిస్ చేపించుకుంటున్నారని అన్నారు. పట ్టణాలకు వెళ్లి జేబులను గుల్ల చేసుకోకుండా పూర్తి ఉచితంగా అందిస్తున్న ఈ 24గంటల డయాలసిస్ సేవలను అశ్వారావుపేటతో పాటు నియోజకవర్గంలోని మిగతా మండలాల కిడ్నీ వ్యాధిగ్రస్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంత మంది వచ్చినా డయాలసిస్ సేవలు అందించేందుకు తాము, సిబ్బంది సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## వీరయ్యను కలిసిన మండల నాయకులు



*దమ్మపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి జిల్లాకు విచ్చేసిన పొదెం వీరయ్యను దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, రొయ్యల సతీష్ కుమార్, వాసం శ్రీను, కొయ్యల ప్రసాద్, కారుమంచి శ్రీకాంత్ ఉన్నారు.

## ఖమ్మం రూరల్‌లో మల్లిబాబుయాదవ్ పర్యటన

*కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్ సోదరుడు సత్యనారాయణ యాదవ్, పద్మల కూతురు మౌనిక, నాగరాజు, కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన నల్లపునేని వినోదరావు, రాణిల ఏకైక కుమారుడు సురేష్, దివిజ, హరిత, సాతానిగూడెం గ్రామానికి చెందిన దుద్దికూరి రంగారావు, విజయలక్ష్మిల ఎకైక పుత్రిక అఖిల, వరప్రసాద్, కామేపల్లి గ్రామానికి చెందిన వాసంశెట్టి వసంతరావు, విజయల కుమారుడు అవినాష్, రవళి ,నెలకొండపల్లి మండలం ఆచార్లగూడెం గ్రామానికి చెందిన జడ శ్రీనివాసరావు, శ్రీదేవిల కుమారుడు వినయ్‌కుమార్, పావనిల వివాహలలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతే కాకుండా ఇటీవల బావిలో పడి మరణించిన పండితాపురం గ్రామానికి చెందిన ధర్మసోత్ నాగమణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భర్త ధర్మసోత్ కిషన్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాసాల మోహన్‌రావు, షేక్ ఫత్తే మహమ్మద్, బానోత్ నర్సింహానాయక్, శీలం పుల్లయ్య, కొమ్మినేని అప్పారావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఇంజం వెంకటేశ్వర్లు, జలగం మంగపతిరావు, చిలకల లింగయ్య, ఆవుల బాబు, ఆవుల కొండయ్య, సుంకనబోయిన సత్యనారాయణ, పెద్ద వెంకన్న, మల్లెల అనంతరాములు, అంబడిపూడి సత్యం పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం...

*కారేపలి, ఆగస్టు 22, ప్రభాతవార్త :*

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, అందులో భాగంగా ప్రతి ఒక్కరు తమ తల్లి గౌరవార్థం ఒక మొక్కను నాటాలని కారేపల్లి పంచాయితీ సెక్రటరీ తిలక్ కిషోర్ గురువారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్‌చార్జీ ఎంపీడీవో రమేష్, ఈజీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరు తమ తల్లిపై ఉన్న గౌరవంతో ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యతలను చేపట్టాలన్నారు. ఇంతకు ముందు గ్రామ పంచాయితీ సిబ్బంది



సహకారంతోప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని తొలగించారు. దీంతో పాటు మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో దోమల ఫాగింగ్, మందులు స్ప్రే చేయించారు. పంచాయితీ పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పరిసరాలను శుభ్రపరుస్తూ బ్లీచింగ్ చల్లిస్తూ అంటూ వ్యాధులు పబలకుండా నివారణ చర్యలు చేపట్టారు. ఈ పరిసరాల పరిశుభ్రతలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా వారు ఉండే పరిసరాల్లో శుభ్రతను పాటించాలని పంచాయితీ సెక్రటరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు, డా॥ సురేష్, శ్రేష్ఠ స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఈజీఎస్ సుధీర్‌బాబు, సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఉత్తమ వార్డెన్‌కు కలెక్టర్ ప్రశంస

*కారేపల్లి, ఆగష్టె 22, ప్రభాతవార్త :*

ఉత్తమ వసతి గృహ సంక్షేమాధికారిగా పోలేవంగా కృష్ణ జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సింగరేణి మండలంలో విధులు నిర్వహించిన కృష్ణ అత్యుత్తమ సేవను కనబరిచినందుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ కృష్ణకు అందజేసి అభినందనలు తెలిపారు. అనతికాలంలోనే మంచి పేరు సంపాధించుకున్న అధికారి కృష్ణకు ప్రశంసా పత్రం రావడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, వసతి గృహ విద్యార్ధులపై, వృత్తిపై చూపిన అకింతభావం చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసిన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## ఈడి కార్యాలయం ఎదుట ధర్నాలో మంజుల



*కారేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :*

ఆదానీ గ్రూపు సంస్థపై జేపీసీ కమిటీ ఏర్పాటు చేయాలని, దేశ ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెష్ డిమాండ్లఓ భాగంగా గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈడీ కార్యాలయం ఎదుట ధర్నా పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా సింగరేణి మండలానికి చెందిన కాంగ్రెష్ నాయకురాలు, టీపీసీసీ మహిళా ఉపాద్యక్షురాలు పగడాల మంజుల హైదరాబదులో జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఈడి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మంత్రులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన ర్యాలీ, ధర్నాలో పాల్గొన్నారు.

## సీతారాంపురంలో పశు వైద్యుడిని నియమించాలి...

*కారేపల్లి, ఆగష్టె 22, ప్రభాతవార్త :*



కారేపల్లి మండలంలోని సీతారాంపురం పశువైద్యశాలకు పశు వైద్యుడిని నియమించాలని గ్రామ రైతులు కోరుతున్నారు. సీతారాంపురంలో కొన్నేళ్ళ క్రితం పశు వైద్యశాలను నిర్మించారు. కొన్నాళ్ళ పాటు ఒక డాక్టర్‌ను నియమించి, కొంతకాలం పాటు పశువులకు వైద్య సేవలు అందించారు. గత 6నెలలుగా ఇక్కడ డాక్టరు లేక మధ్యలో ఒకరిద్దరిని, డిప్యూటేషన్‌పై పంపించారు. వారు మరో ప్రాంతానికి బదిలీ కావడంతో ఇక్కడ పశువైద్యుడు లేక ఈ ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పశు వైద్యశాలకు చుట్టుపక్కల 10 గ్రామాల రైతులు పశువులను తీసుకొని వైద్యానికి వచ్చేవారు. వ్యవసాయ సీజన్ ఆరంభం కావడంతో దానికి తోడు వర్షాలు ప్రారంభమై పశువులకు అనేక వ్యాధులు సంభవిస్తున్నాయని, ఇక్కడ పశు వైద్యుడు లేకపోవడంతో పశువైద్యం కోసం తాము నానా తంటాలు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అదికారులు స్పందించి తమ గ్రామానికి పశువైద్యుడిని నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి...

## రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా



*కొణిజర్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికి రూ. 2లక్షల వరకు రుణమాఫీని చేస్తామని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆ దిశగా 3విడతలలో చేసిన రుణమాఫీలో రూ,. 2లక్షలకు పైన రుణం ఉన్న రైతులుకు ప్రభుత్వం నిరాశ మిగిల్చిగా మరో పక్క రూ. 2లక్షలకు ఫోను మిగతా రుణాన్ని ముందుగా తిరిగి బ్యాంకులకు చెల్లిస్తే మిగిలినరూ. 2లక్షలకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటన ఇవ్వగా అట్టి ప్రకటనతో రైతుల్లో ఓ పక్క నిరాశతో పాటు అయోమయంలో పడేసింది. ఇది ఇలా ఉండగా... ఓ పక్క రైతులు అప్పులు తెచ్చి వ్యవసాయానికి




పెట్టుబడి పెట్టి ఎట్లా గట్టెక్కుతుందానని అనుకొంటున్న తరుణంలో మరో అదనపు భారంగా బ్యాంకులకు అప్పు చెల్లించుమనే ఆదేశాలు రైతులకు కలవరపెడుతున్న పరిస్థితి నెలకొంది. ఇట్టి సమస్యపై ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించాలనే పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో స్దానిక బీఆర్ఎస్ నాయకులు, రుణామాఫీ కాని రైతులతో కలసి రైతు దర్నా చేపట్టారు. అనంతరం మండల తహాశీల్దార్ వ్యవసాయ అదికారికి వినతిపత్రం సమర్పించి రైతులను ఆదుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... వ్యవసాయానికి పెట్టుబడికి కూడా డబ్బులు సమకూర్చుకోలేని రైతులకు బ్యాంకుల్లో ఉన్న అప్పు చెల్లించమనడం సబబు కాదని, రైతు పరిస్దితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి, అన్సర్ లేకుండా రుణమాపీ చేసే విధంగా మరో నిర్ణయం తీసుకొని రైతులను ఆదుకోవాలని ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పొట్ల శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ కిలారు మాధవరావు, బోడపోతుల బాబు, పాసంగులపాటి శ్రీనివాసరావు, దొడ్డపనేని రామారావు, పాముల వెంకటేశ్వర్లు, దరావత్ బాబులాల్, భూక్యా మీటు, నర్సింహానాయక్, ఇతర నాయకులు, మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన సీపీఎం నాయకులు .

*కారేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :*

కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండా సామ్యాతండా సీపీఎం సీనియర్ నాయకులు భూక్యాతోప్యానాయక్ కూతురు వాణిశ్రీ వివాహం ఉపేందర్‌తో అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వందించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్‌చార్జ్ భూక్యా వీరభద్రం, సీపీఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్, గిరిజన సంఘం మండల కార్యదర్శి బాణోత్ బస్సీలాల్ నాయక్, మండల గిరిజన సంఘం నాయకుడు భూక్యా పవన్ నాయక్, వాంకుడోత్ గాంధీ నాయక్‌లు ఆశీర్వందించారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్ధిక సాయం

*కారేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్ధిక సాయంగా గురువారం రూ. 10వేలు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన కాసాని రమేష్ వీత్తి రీత్యా ఫోటోగ్రాఫర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ... కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. మృతుడి కుటుంబానికి అండగా మండల ఫోటోగ్రాఫట్ అసోసియేషన్ తరుపున రూ. 6వేలు, రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె హుస్సైన్ రూ. 4వేలు ఆ కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. అనంతరం ఆ కుటుంబానికి జిల్లా కమిటీ తరుపున రూ. 10వేల చెక్కును అందజేసి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల అధ్యక్షులు ఆదినారాయణ, మాజీ అధ్యక్షులు రాధాకృష్ణ, గౌరవ సలహాదారులు పిచ్చయ్య, కమిటీ సభ్యులు వరప్రసాద్, బాబా, ప్రసాద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో బిఆర్ఎస్ నిరసన

## ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు

## రూ.2లక్షలు రుణమాఫీ చేయాలి



*కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల రుణాలను మాఫీ చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, కాట్రాల రాంబాబు, మండల కార్యదర్శి చిప్పలపల్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.వెంటనే రైతులకు నిబంధనలు లేకుండా రుణమాఫీ చేయాలని గురువారం కోరారు.తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు.రుణమాఫీ చేయాలని కామేపల్లి తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్‌కు వినతిపత్రం సమర్పించారు.షరతులతో మాఫీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులైన రైతులకు వెంటనే రైతు భరోసా, రుణమాఫీ పథకాలు అమలు చేయాలన్నారు.లేని పోని షరతులు పెట్టి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆదూరి ప్రసాద్, సామా రామిరెడ్డి, గుగులోతు కిషన్, ధారవత్ నాగేశ్వరరావు, బానోత్ గోపిచందు, గుగులోత్ కిషన్, భూక్యా రాంజీ, కొనకంచి శంకర్‌రావు, భూక్యా నంద, బట్టు శంకర్, పుచ్చకాయల బాబు, పుచ్చకాయల ఉదయ్, టి.నర్సింహారావు, మామిడాల విజయ్ కుమార్, రాంబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేయించిన పీవో



సత్తుపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త: సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి ఓపెన్ కాస్టు గనిలో పని చేస్తున్న కార్మికులకు నిర్మించిన పీవీ. నర్సింహారావు కాలనీలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్‌కు బుధవారం ఏఐటియుసి నాయకులు ఇచ్చిన వినతిపత్రానికి పీవో స్పందించారు. ద్వారకాపూరి కాలనీ నుండి పీవీ నర్సింహారావు కాలనీకి వచ్చే మార్గం మధ్యలో దెబ్బతిన్న రోడ్డును గురువారం పీవో ప్రహ్లాద్ ఆదేశాల మేరకు జేసీబీతో మట్టి పోసి రోడ్డు బాగుచేయించారు. కార్మికుల సమస్యకు స్పందించినందుకు పీవో ప్రహ్లాద్‌కు, మేనేజర్‌లకు ఏఐటియుసి నాయకులు, బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ ధార భీమయ్య, ఫిట్ సెక్రటరీ జి. నర్సింహారావు, కోశాధికారి డి.నర్సింహారావు, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ సూర్యప్రకాష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

### మృతుడి తల్లిదండ్రులకు రూ. 5 లక్షలు అందించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త: పొలంలో పనుల నిమిత్తం వెళ్లిన విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందడంతో విద్యుత్‌శాఖ సహకారంతో రూ. 5 లక్షల విలువైన చెక్‌ను మృతుడి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ గురువారం అందజేశారు. లంకపల్లి గ్రామానికి చెందిన బోగి శేషాద్రి పొలంలో పనులు చేస్తుండగా, ప్రమాద వశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. విద్యుత్‌శాఖ సహకారంతో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తల్లిదండ్రులు బోగి వెంకటేశ్వర్లు, లీలావతిలకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి చేతుల మీదుగా రూ. 5 లక్షల చెక్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డిఈ ఎల్. రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి



పినపాక, ఆగస్టు 22 - ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన రైతులందరికీ ఆంక్షలు లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్యకు వినతి పత్రాన్ని అందించారు. ఎంతో మంది రైతులు రుణమాఫీ కాకపోవడంతో ఆందోళనతో నిత్యం బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతీ రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసుబాబు, రవి శేఖర్ వర్మ, కాయం శేఖర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయ, విగ్రహ ప్రతిష్ఠ



కల్లూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠా పూజా మహోత్సవ కార్యక్రమంలో, అన్న ప్రసాద కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పిట్టల భిక్షాలు, చింతకాయల వీరభద్రం, యం. వెంకటయ్య, రాములు, చింతకాయల పుల్లారావు, రాయి పాపారావు, బోయన కృష్ణ, చిలకా మోహన్‌బాబు, మొరుగు భద్రి, చింతకాయల నరసింహారావు, పిట్టల విశ్వనాథం, బొల్లిపోగు రవి కుమార్, కల్లూరు,పెనుబల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం ప్రభాకర్ చౌదరి, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏనుగు సత్యంబాబు, కాంగ్రెస్ యూత్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, కెవిఆర్, చెన్నూరు కాంగ్రెస్ యువ నాయకుడు హనుమతండా మాజీ సర్పంచ్ ధరావత్ మోహన్‌నాయక్, ఎనుముల రాము యాదవ్, కేసరి మధుసూధన్‌రెడ్డి, పరిమి భరత్, తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు, మేకల సాంబ, కల్లూరు మండల, పట్టణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన బస్టాండ్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త



కలూలరు పట్టణం బస్టాండ్ ప్రాంగణంలో కల్లూరు గ్రామపంచాయితీ ఈఓ నాగేశ్వరరావు, స్పెషలాఫీసర్ ఎంపిడిఒ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా కల్లూరు పట్టణ నూతన బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కెవిఆర్, చెన్నూరు, ఏనుగు సత్యంబాబు, ఆళ్ళకుంట నరసింహారావు, హనుమతండా సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్, బుక్యా శివకుమార్ నాయక్, తురాబ్ అలీ, మేకల సాంబ, మట్టా రామకృష్ణ, కేసరి శ్రీనివాసరెడ్డి, కేసరి మధుసూధన్‌రెడ్డి, పరిమి భరత్, ప్రభుత్వ అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కల్లూరు మండల పట్టణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు



పాల్వంచ, ఆగస్టు 22 - ప్రభాతవార్త: ఖాసీం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో స్థానిక పూర్ణ హోటల్‌లో పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి నిండు నూరేళ్ళ ఆరోగ్యంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్, చింతా నాగరాజు, బాషా, బ్రహ్మం, భాస్కర్, మంజూర్ భాయ్, సిద్ధు, మస్తాన్, దేవా పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలి



తల్లాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని రైతు సంఘం తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలలో రైతు ఋణమాఫీ ఉందంటేనే రైతులు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించారని, అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నా నిబంధనల పేరుతో తగ్గించే ప్రయత్నం చేస్తుందన్నారు. రైతు ఋణమాఫీ వచ్చే వరకు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, కళ్యాణపు కృష్ణయ్య, పులి వెంకట నర్సయ్య, అనుమోలు కృష్ణయ్య, పులి కృష్ణయ్య, రాజబోయిన సైదులు, గుంటుపల్లి వెంకటయ్య, షేక్ నన్నేసాహెబ్, షేక్ మస్తాన్, కట్టా దర్గయ్య, కూచిపూడి రమేష్, అయిలూరి సత్యనారాయణరెడ్డి, పేరసాని వెంకటయయ, పేరసాని రాజేశ్వరరావు, కుప్పాల నాగేశ్వరరావు, మేడి నాగేశ్వరరావు, షేక్ పాషా, కటికి శ్రీనివారావు, షేక్ మైబల్లి తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ టూ హెల్ప్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దోమతెరలు పంపిణి



తల్లాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త హార్ట్ టూ హెల్ప్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఏన్కూరు మండల పరిధిలో ఉన్న కొత్తమేడేపల్లి గ్రామంలో దాత, విద్యుత్‌శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అమృత సహకారంతో 60 కుటుంబాలకు దోమతెరలతో పాటు 35 మంది చదువుకుంటున్న విద్యార్థులకు 35 ప్లాస్టిక్ మ్యాట్స్ అందించారు.

ఎటువంటి సౌకర్యం లేకుండా అడవులలో నివశిస్తున్న ఆదివాసీ కుటుంబాలు అడవుల్లో వర్షాకాలంలో దోమకాటుకు గురై అనారోగ్యం బారిన పడకుండా దోమతెరలను అందిస్తున్నామన్నారు. గతంలో కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలికాలంలో దుప్పట్లు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బట్టలు, నిత్యావసర సరుకులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మూడు రవీ నాయక్, మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్, ఎన్‌సిఎల్‌పి ఉపాధ్యాయులు జయరాం నాయక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన, ధర్నా

*నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

ఎటువంటి నిభంధనలు లేకుండా రైతులు అందరికి రూ.2లక్షలు రుణమాఫీని ప్రభుత్వం అమలు చేయాలని బిఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందరరెడ్డి సూచనల మేరకు గురువారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన ధర్నా నిర్వహించారు. తొలుత ధర్నా శిభిరం వద్ద తెలంగాణ తల్లి చిత్రపటంకు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పాలాభిషేకం చేసారు. రైతాంగానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున నినాధాలు చేసారు. రైతుల రుణమాఫీలో ప్రభుత్వంకు స్పష్టత లేదని, రుణమాఫీ పేరిట రైతులను ఇబ్బంది పెట్టడం మంచి పద్దతి కాదని, రైతులు అందరికి రుణమాఫీ వర్తింప చేయాలని వారు నినాధాలు చేసారు. అనంతరం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు స్దానిక



పిఎస్సార్ సెంటర్ నుంచి మండల వ్యవసాయశాఖ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్ళి మండల వ్యవసాయశాఖ గ్రీవెన్స్ అధికారి ఎం.ప్రసాదుకు వినతిపత్రం అందచేసారు. అంతకు ముందు ధర్నా శిభిరం వద్ద మండల బిఆర్ఎస్ అధ్యక్షుఉడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతాంగానికి రూ.2లక్షలు రుణమాఫీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. రుణమాఫీ పధకంను ప్రభుత్వం మాటలకే పరిమితం చేసిందని ఆయన విమర్శించారు. రుణమాఫీ పేరిట ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. రైతుల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేసేంత వరకు రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పివైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, పైనంపల్లి



పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి మాజీ ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, మండల ప్రజా పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు గొలుసు రవి, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, యాతాకుల భాస్కర్, కుండా శ్రీనివాసరావు, చెరువు నర్సింహరావు, జటంగి వెంకన్న, భూక్య సుధాకర్, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు, బాణోత్ శంకర్, బాజా నాగేశ్వరరావు, సాయిని సత్యనారాయణ, నర్సింహరావు, కొండా కనకప్రసాదు, లింగం యలమంద, దాసరి ఉదయ్, బట్టపోతుల ప్రకాశం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## 23న జరిగే సిపిఎం ధర్నాను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

రైతులు అందరికి రూ.2లక్షలు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23వ తేదీన నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు సిపిఎం శ్రేణులకు పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక విలేకరులతో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతులు అందరికి రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని హమీ ఇచ్చిన రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తి స్దాయిలో అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచి పద్దతి కాదని ఆయన చెప్పారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులలో పేర్లు, చిరునామాలలో తప్పులు, రెండు లక్షలు అప్పులు వివిద బ్యాంక్‌లలో ఉండటం వంటి సాంకేతిక కారణాలతో రుణమాఫీ చేయకుండా పెండింగ్‌లో ఉంచడాన్ని ఆయన తప్పుపట్టారు. కొంత మంది రైతులకే

రుణమాఫీ చేసి మిగిలిన వారికి రుణమాఫీ చేయకపోవడం అన్యాయమని ఆయన చెప్పారు. ప్రభుత్వం పునరాలోచించి సాంకేతిక కారణాలు చెప్పకుండా ప్రతి రైతుకు రూ.2లక్షలు రుణమాఫీ అమలు చేయాలని, లేనియెడల పెద్దఎత్తున రైతులతో ఆంధోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, సిరికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏఇవో అవార్డు దక్కించుకున్న శిరీష



*నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

చెరువుమాధారం క్లస్టర్ నందు ఏఇవోగా విధులు నిర్వస్తున్న బి.శిరీషకు ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఏఇవో బి.శిరీష ఈఅవార్డుకు ఎంపికైనారు. కాగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున వైరాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సభ ఉండటంతో అక్కడ వ్యవసాయశాఖ తరుపున విధులు నిర్వహిస్తున్న ఏఇవో శిరీషకు అరోజు ఈఅవార్డును అందుకోలేక పోయారు. దీంతో గురువారం ఖమ్మం నందు ఏఇవో బి.శిరీషకు ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డును, ప్రశంసాపత్రంను జిల్లా కలక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అందచేసారు. రైతులతో కల్సిపోయి వ్యవసాయశాఖ తరుపున ఉత్తమ సేవలను అందించినందుకు గాను ఏఇవో బి.శిరీషకు ఈఅవార్డు లభించింది. జిల్లా స్దాయి ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా బి.శిరీషకు అవార్డు లభించడం పట్ల వ్యవసాయశాఖ అధికారులు, సహచర ఉద్యోగులు, రైతులు ప్రత్యేకంగా అభినందించారు.

## నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద



*కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపుదలకు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఏవో బి.తారాదేవి, ఏపీఎం కట్ట సురేంద్రబాబు, హెచ్ఎం ఏ.శైల, ప్రముఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత, పర్యావరణ ప్రియులు చిలుముల రమేష్ పిలుపునిచ్చారు.నాటుదాం.... ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా కామేపల్లి ఉపాధి హామీ ,సెర్ప్ కార్యాలయం, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మొక్కలు నాటారు.మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, అధికారులు, ఉద్యోగులు, ఈజీఎస్, సెర్ప్, పాఠశాల సిబ్బంది భాగస్వామ్యంతో పండ్ల మొక్కలను నాటారు.నాటిన మొక్కలకు నీళ్ళు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు.మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అన్నారు.కాలుష్యాన్ని తరిమేసి పల్లెలలను పచ్చదనంతో కళకళలాడే విధంగా కృషి చేయాలని, తద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని కోరారు.మొక్కలతో ఉచితంగా విలువైన ఆక్సిజన్‌తో పాటు ఆరోగ్యం లభిస్తుందన్నారు.విరివిగా మొక్కలు నాటి నిర్ధేశించిన లక్ష్యాన్ని అధిగమించి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్‌లు భాస్కర్, బావ్‌సింగ్, సుప్రియ,కుమార్, సీసీలు కటికోల వీరభద్రం, పెరుగు మల్లయ్య, ఎన్నమాల సరోజిని, ఫీల్డ్ అసిస్టెంట్‌లు అజ్మీర రమేష్, సిహెచ్ కమల కుమారి,నూకల కుమారి, సీవో శ్రీను, మార్కపూడి రాంబాబు, జర్పల రమేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీకి విద్యుత్ శవపేటిక వితరణ

*పినపాక, ఆగస్టు 22 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామానికి చెందిన సుంకర రమణయ్య భార్య సావిత్రి ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు. ఆమె జ్ఞాపకార్థం పంచాయతీకి రూ.85 వేలు విలువ చేసే విద్యుత్ శవపేటికను గురువారం పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణికి గ్రామ పెద్దల సమక్షంలో అందించారు. రమణయ్య కుమారులు సుంకరి రాధాకృష్ణ, సాయి, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై ప్రతిపక్ష నాయకుల ధర్నా సిగ్గుచేటు

### - చైర్మన్ తుపాకుల యలగొండస్వామి

*ముదిగొండ ఆగష్టు 22, ప్రభాతవార్త :*




ముదిగొండలో ప్రతిపక్ష నాయకులు రైతుల రుణమాఫీ కాలేదని ధర్నా చేయడం సిగ్గుచేటని సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రు.2 లక్షలు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ విషయంలో ఎవరు అధైర్యపడొద్దు అన్నారు. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు రుణమాఫీ పై రైతులకు పూర్తి సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. భరోసా ఇచ్చినప్పటికీ, ధర్నాలు రాస్తారోకోలు చేయడం హేయమన్నారు. రుణమాఫీ పూర్తికాకముందే ప్రభుత్వం పై ప్రతిపక్షం బురదజల్లాలని చూస్తుందన్నారు. రుణమాఫీ పై కొన్ని బ్యాంకులు రైతుల పూర్తిస్థాయి వివరాలను అందించలేకపోయాయని చెప్పారు. కొంతమంది రైతుల ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన రుణాలను ఈ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి విముక్తిని కల్పించిదన్నారు. ప్రతి కుటుంబంలో రేషన్ కార్డు ఉన్నా లేకపోయినా రైతుకి రు.2 లక్షల రుణమాఫీ ఇచ్చిన మాటకు కట్టుబడి తప్పక చేస్తుందని చైర్మన్ యలగొండ స్వామి తెలిపారు.

## రేపటి నుండే ఇంటింటి సర్వే...

### ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*ముదిగొండ ఆగష్టు 22, ప్రభాతవార్త:*



రేపటి నుండే మండల కేంద్రం ముదిగొండతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటింటి ఓటర్ల జాబితా సర్వేని నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలోని ఓటర్లం దరూ ఓటర్ కార్డులోని తమ తప్పులను సరిచేసేందుకు వీలుగా మీ ఇంటికే బిఎల్‌వోలు వస్తారని, వారికి మీ ఓటర్ కార్డులో సవరణలను, ఆధార్‌కార్డు ఆధారంగా, చదివిన పత్రాలలో (సర్టిఫికెట్లు) ఆధారంగా సరి చేసుకునేందుకు వీలుంటుందని అందుకుగాను ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి కోరారు. ఇంకా ఏదైనా సమస్య ఉన్న వెంటనే గ్రామ కార్యదర్శికి తెలియపరచి తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# నూతన ఆర్వోఆర్ చట్టంపై సలహాలు, సూచనలు అందజేయాలి

## ముసాయిదాపై వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



**ఖమ్మం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లోరెవిన్యూ అధికారులు, న్యాయవాదులు, నిపుణులతో నూతన రెవిన్యూ చట్టం 2024 ముసాయిదాపై వర్క్‌షాప్ నిర్వహించారు. నూతన రెవిన్యూ చట్టం 2024 ముసాయిదా బిల్లులో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశ్యాన్ని జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం నూతన రెవిన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని , దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన రెవిన్యూ చట్టం 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వర్క్‌షాప్ నిర్వహించినట్లు ఆయన అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లుపై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ అధికారులు తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు.నూతన రెవిన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే వెంటనే రాత పూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సిసిఎల్ఏకు సమర్పిస్తామని కలెక్టర్ అన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న రెవిన్యూ ఉద్యోగులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు తమ సూచనలు సలహాలు తెలిపారు. గ్రామంలోని అబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని వారు అన్నారు. సమగ్ర భూ సర్వే చేపట్టాలని వారు కోరారు. భూ రిజిస్ట్రేషన్ మార్పులు, సంబంధిత గ్రామంలో ప్రచారం చేయాలని వారు తెలిపారు. వారసత్వ ముటేషన్లు ఉచితంగా చేయాలని, రెవిన్యూ రికార్డులు రెవెన్యూ గ్రామాల వారిగా కాకుండా, గ్రామాల వారిగా చేపట్టాలన్నారు. సాదాబైనామా దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని వారు తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవిన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి.గణేష్, ఎల్.రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని తహశీల్దార్లు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు

## హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ జాయింట్ డైరెక్టర్ ఇందుమతి



**ఖమ్మం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కృషితో సిద్ధించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు ప్రవేశాల కోసం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్, జాయింట్ డైరెక్టర్, హైదరాబాద్ బి.ఇందుమతి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిప్లొమో చేస్తే ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయన్నారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న60 సీట్లను వినియోగించుకోవాలన్నారు. అడ్మిషన్ల కోసం ఐఎస్‌హెచ్‌టి. తెలంగాణ.జివోవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి సమాచారం కోసం సహాయ సంచాలకులు, చేనేత జౌళిశాఖ, హనుమకొండ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ యం.విజయలక్ష్మి, తెలంగాణ పద్మశాలి అధ్యక్షులు కమర్తపు మురళి, బిజ్జ వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లాలోని సహకార సంఘాల అధ్యక్షులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు



## ఖమ్మంలో అంబరాన్నంటిన జానపద సంబరాలు

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో జానపద సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం నగరంలోని మయూరి సెంటర్ పెవిలియన్ గ్రౌండ్ నందు ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జానపద కళాకారులు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న జానపద కళల్ని బతికించాలని, అర్హులైన నిరుద్యోగ కళాకారులను గుర్తించి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలని, వృద్ధ కళాకారులకు కొత్త పెన్షన్లు ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి నిరుద్యోగ కళాకారులు అందరూ కూడా ప్రభుత్వం ద్వారా కార్యక్రమాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వంజానపద అకాడమీ ఏర్పాటు చేయాలని, అర్హులైన వృద్ధ కళాకారులందరికి పదివేల రూపాయలు పెన్షన్ అందించాలని, జిల్లాలో ఉన్నటువంటి అన్ని రకాల జానపద కళారూపాలకి పునర్జీవం పోయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోలూరి రాము, రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎం పులా సతీష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు నంద్యాల నాగేశ్వరరావు,సీనియర్ కళాకారుడు కొప్పర్ల గురవయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి అద్దంకి నరసింహారావు, జిల్లా కమిటీ సభ్యులు దప్పు శ్రీకాంత్, పెద్దపాక విజయ్, హిందూ జైహింద్, దప్పుకు శివ, కొలిపాక నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, నారాయణ తదితర కళాకారులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,

భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364